

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
08 పేజీలు శుక్రవారం 03 నవంబర్ 2023 www.navatelangana.com

పొత్తుల్లేవు...
ఒంటరిగానే బరిలోకి సీపీఐ(ఎం)

- ఉమ్మడి జిల్లాలో ఆరు చోట్ల పోటీ
- రెండు రోజుల్లో అభ్యర్థుల ప్రకటన
- మునుగోడులో సీపీఐకి మద్దతు
- నేడు మిర్యాలగూడలో జిల్లా స్థాయి సమావేశం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇండియా కూటమిలో భాగస్వామ్యంగా ఉన్న సీపీఐ(ఎం) తెలంగాణలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకోవాలనుకుంది. కానీ కాంగ్రెస్ చెప్పిన మాటకు నిలబడికపోవడంతో చివరకు సొంతంగానే బరిలో దిగాలని నిర్ణయించారు. ఈ విషయాన్ని బుధవారం హైదరాబాదులో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మీడియాకు వెల్లడించారు. బీజేపీని ఓడించడమే ప్రధాన లక్ష్యంతో తమ పార్టీ పనిచేస్తుందని తెలిపారు. బీజేపీ బలం లేని చోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ నెలకొంటే బీఆర్ఎస్‌ను ఓడించేందుకు కృషి చేస్తామన్నారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 24 స్థానాలు పోటీ చేసేందుకు రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించి అందులో ప్రధానంగా 17 స్థానాలలో పోటీ చేయాలని నిర్ణయించారు. ఈ స్థానాలలో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ఒకటి రెండు రోజుల్లో ఖరారు చేసి ప్రకటిస్తారని సమాచారం.

ఉమ్మడి జిల్లాలో ఆరు స్థానాల్లో పోటీ..

ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఆరు స్థానాల్లో పోటీ చేసేందుకు సీపీఐ(ఎం) నిర్ణయించింది. ఇందులో నల్గొండ జిల్లాలో మిర్యాలగూడ, నకిరేకల్, నల్గొండ ,సూర్యాపేట జిల్లాలో కోదాడ ,హుజూర్‌గర్, యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి స్థానాల్లో పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు. మిగిలిన స్థానాల్లో కూడా పోటీ చేసే విషయంపై ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. కాంగ్రెస్‌తో సీపీఐ పొత్తు కుదరకపోతే మునుగోడులో సీపీఐ పోటీ చేసే అవకాశముంది. దీంతో ఆ పార్టీకి సీపీఐ(ఎం) మద్దతు తెలపనుంది.

సీపీఐ(ఎం) పోటీతో కాంగ్రెస్‌కు నష్టం

బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని లక్ష్యంతో కాంగ్రెస్తో జత కట్టాలని భావించిన సీపీఐ(ఎం)కు కాంగ్రెస్ నాయకులు కలిసి రాకపోవడంతో ▸ మిగతా 7లో...



ఎన్నికలు సజావుగా కొనసాగేందుకు...
సహకారమందించాలి

- సరిహద్దు చెక్ పోస్టుల్లో గట్టి నిఘా ఏర్పాటు చేయాలి
- కలెక్టర్ వెంకట్రావ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, ఎస్పీలతో సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్పీ, పలు శాఖల అధికారుల సమావేశం

నవతెలంగాణ -కోదాడరూరల్

ఎన్నికలు సజావుగా కొనసాగేందుకు సరిహద్దు జిల్లా యంత్రాంగం సహకారమందించాలి అని సరిహద్దు జిల్లా కలెక్టర్లు వెంకట్రావ్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు అన్నారు. గురువారం ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లులో ఆ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు డీసీపీ అజిత్, ఇతర శాఖల అధికారులతో,సూర్యాపేట జిల్లా కలెక్టర్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్ హెగ్డే,ఇతర జిల్లా యంత్రాంగంతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు నిబంధనల ప్రకారం పారదర్శకంగా కొనసాగేందుకు పూర్తి సహకారమందిస్తామన్నారు. రాష్ట్ర సరిహద్దుల నుండి అక్రమంగా తరలించే మద్యం, ▸ మిగతా 7లో...

బీఆర్ఎస్‌తోనే వికలాంగులకు ఆర్థిక భరోసా



- కారును గెలిపిస్తే మంచి డ్రైవర్ గా పని చేస్తా
- గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

వికలాంగులకు ఆర్థిక భరోసా బీఆర్ఎస్‌తోనే సాధ్యపడుతుందని బీఆర్ఎస్ సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సత్య గార్డెన్స్‌లో నిర్వహించిన వికలాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన, అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. కాంగ్రెస్ నాయకులు తాము అధికారంలో రాజస్థాన్‌లో పెన్షన్ రూ.4 వేలు ఎందుకు ఇస్తలేరని, బీజేపీ గుజరాత్ లో 24 గంటల కరెంటును ఎందుకు ఇస్తలేరని ప్రశ్నించారు. మోడీ అంబానీ, అదానీలకు దోచి పెట్టేందుకు గ్యాస్ ధరను పెంచారని ఆరోపించారు. గత ప్రభుత్వాల హయాంలో లేని అభివృద్ధిని చేసి చూపించామన్నారు. కారుని గెలిపించుకుంటేనే పేదలకు మేలు చేసే డ్రైవర్‌గా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి డైరెక్టర్ ఒంటెద్దు నరసింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నయీం, మండల అధ్యక్షుడు పేర్ల సోమయ్య, మండల కమిటీ సభ్యులు వెంకటరెడ్డి, రాములు, రవి, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, మండల, గ్రామశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

పోరు షురూ..

- నేడు నామినేషన్ల స్వీకరణ
- నామినేషన్లకు మహుర్తాలు చూసుకుంటున్న అభ్యర్థులు
- 9న ఏకాదశిన భారీగా నామినేషన్ల దాఖలు
- ఖరారు కానీ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా
- ఆశావహుల్లో కొనసాగుతున్న ఉత్కంఠ



అసెంబ్లీ ఎన్నికల తొలి ఘట్టం నేడు ప్రారంభం కానున్నది. నేటి నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు.ఎన్నికల షెడ్యూల్ లో ముఖ్యమైన తేదీల ప్రకారం..13 వ తేదీన నామినేషన్ల పరిశీలన,15 న నామినేషన్ల ఉపసంహరణ,30న పోలింగ్ జరుగనున్నది. డిసెంబర్ 3న కౌంటింగ్, అదే రోజు ఫలితాలు వెలువడుతాయని ఎలక్షన్ కమిషన్ వెల్లడించిన విషయం తెల్సిందే. ఈ క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల బరిలోకి నిలిపే అభ్యర్థుల విషయంలోనూ, ఎప్పుడు ఎవరు నామినేషన్లు దాఖలు చేయాలనే అంశంపైన పెద్ద ఎత్తున దృష్టి సారించాయి. అంతేకాదు ఇప్పుడు తమ జాతకం ఎలా ఉంది? ఏ సమయంలో నామినేషన్ వేయాలి? ఎప్పుడు ప్రచారం మొదలు పెట్టాలి? వంటి అనేక విషయాలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు. 3వతేదీ నుండి10తేదీ వరకు నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు స్వీకరిస్తారు. నామినేషన్లు దాఖలు చేయడానికి ఏ రోజు మంచిది అని తెలుసుకోవడానికి ఇప్పటికే అభ్యర్థులు జ్యోతిష్య శాస్త్ర నిపుణుల వద్దకు పరుగులు పెడుతున్నారు.

నవతెలంగాణ -సూర్యాపేట

సీఎస్‌లో...

c m y k

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం నవంబర్ 03, 2023 | www.navatelangana.com



బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో నల్లగొండ మండలం వెలుగుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు గురువారం బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు నారబోయిన బిక్షం, సర్పంచ్ ఈగల లక్ష్మారెడ్డి ఎంపీటీసీ మెండు మణిపాల్ రెడ్డి, ఏం. రామ్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేప అమృత రెడ్డి, పోతిబాక యాదయ్య, జగన్నాథం, లింగయ్య, ఉన్నారు.

నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ

- ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి
- రిటర్నింగ్ అధికారి చెన్నయ్య

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు గాను నేడు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి చెన్నయ్య తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 3న ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేస్తుందని ఆ వెంటనే నామినేషన్ పత్రాలు జారీ చేస్తామని, అడిగిన ప్రతి ఒక్కరికి ఉచితంగా పత్రాలను అందచేస్తామన్నారు. దీనికోసం కార్యాలయం వద్ద ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేసామని చెప్పారు. నామినేషన్ పత్రాలు ఈనెల 3నుంచి 10వ తేదీ లోపు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు స్వీకరించడం జరుగుతుందని ఈనెల 5న ఆదివారం సెలవు ఉన్నందున ఆరోజు నామినేషన్ స్వీకరించబడదని తెలిపారు. నామినేషన్ స్వీకరణ సమయానికి ఒక్క నిమిషం ముందుగాని ఒక్క నిమిషం ఆలస్యంగాని స్వీకరించబడదని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలు అయితే రూ.5వేలు డిపాజిట్, మిగతా అభ్యర్థులు రూ. 10వేలు చెల్లించాలని, వీటిన బ్యాంక్ చలానా రూపంలో చెల్లించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలు తప్పనిసరిగా కుల ధృవీకరణ పత్రాలు జత చేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ సమర్పించే అభ్యర్థులు ఎక్కువ మంది వచ్చినట్లయితే ముందు వచ్చిన అభ్యర్థులను వరుస క్రమంలో తీసుకుంటామని వారికి ముందుగానే వరుస క్రమంలో ప్రాధాన్యత అంకెలు ఇచ్చి దాని ఆధారంగా ఒకరి తరువాత ఒకరిని అనుమతించి నామినేషన్ స్వీకరిస్తామన్నారు. చివరి తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే కార్యాలయంలోకి వచ్చిన అభ్యర్థులను మాత్రమే పరిగణలోకి తీసుకోని వారి నామినేషన్లను స్వీకరిస్తామని ఒక్క నిమిషం ముందుగాగాని ఆలస్యమైనా స్వీకరించమని తెలిపారు. ఓటు హక్కును వినియోగించుకునే ఓటర్లు 12రకాల గుర్తింపు కార్డులు చూపించవచ్చన్నారు. బీఎల్‌వోల ద్వారా అందించే ఓటరు స్లిప్పులతోపాటు 12రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి చూపించి ఓటు వేయవచ్చన్నారు. డి.ఎస్.పి వెంకటగిరి మాట్లాడుతూ నియోజకవర్గంలో 268 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఇందలో 41 అతి సమస్యాత్మక, 9 సమస్యాత్మక కేంద్రాలు ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రవేశించే ఆయా ప్రధాన గ్రామాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని దామరచర్ల వద్ద, తుంగపాడు బందం వద్ద, కుక్కడం, వేములపల్లి మండలంలోని ఆమనగల్లు వద్ద, ఆలగడప టోల్‌గేట్‌వద్ద ప్రత్యేకంగా చెక్‌పోస్టులను ఏర్పాటు చేశాం. ఇక్కడ ప్రత్యేక బలగాలతో బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వెంకటేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి



- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

వీధి నిర్వహణలో ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన పగుడోజు వెంకటేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన వెంకటేష్ వెంకటేష్‌కు తగిన వైద్య ఖర్చులు ఇవ్వాలని వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కర్ణన్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనగల్ మండలం పొనుగోడు గ్రామపంచాయతీలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్న పగడోదు వెంకటేష్ దసరా పండుగ సందర్భంగా కరెంట్ బల్బులు వేయాలని సర్పంచ్ ఆదేశించడంతో స్తంభం ఎక్కి లైట్స్ వేస్తుండగా కరెంట్ షాక్ గురై తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. సర్పంచి, కార్యదర్శి మా దగ్గర డబ్బులు లేవు ఏం చేయాలని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని అన్నారు. ఇంకొక ఆరు నెలల వరకు వైద్యం, బెడ్ రెస్ట్ అవసరమని డాక్టర్లు చెబుతున్నారని ఈ నేపద్యంలో ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం జిల్లా అధికారులు తగిన ఆదేశాలు ఇచ్చి ఆ కుటుంబానికి తగిన వైద్య ఖర్చులకు సరిపడా డబ్బులు ఆ కుటుంబానికి అవసరమైన ఆర్థిక సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, సిఐటియు జిల్లా సహకార దర్శి దండంపెల్లి సత్తయ్య, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా నాయకులు ఇరిగి ఎల్లేష్, జిల్లా విజయ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్

నవతెలంగాణ-దేవరకొండ



కాంగ్రెస్ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ సమక్షంలో దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ సర్పంచిగా పనిచేసిన ఉమ్మడి శేరిపల్లి పెద్దతండా సర్పంచ్ రామావత్ పద్మ-తుల్చ నాయక్ తోపాటు ఉప సర్పంచ్ మోహన్ మరియు వార్డు సభ్యులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. దేవరకొండ పట్టణం 14వ వార్డ్ కౌన్సిలర్, బిజెపి ఫ్లోర్ లీడర్ గాజుల మురళి బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 8వ వార్డు కౌన్సిలర్ నేతాల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ 100 కుటుంబాల యాదవులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలంలోని పడమటిపల్లి, వైదోని వంపు గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లోకసాని శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ జానీ యాదమ్మ, మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ,మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్మా, మాజీ మార్కెట్ చైర్మన్ లు లక్ష్మమ్మ-కృష్ణయ్య, ముక్క మాల వెంకటయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు జాల నర్సింహారెడ్డి పట్టణ అధ్యక్షులు ఎండి యునూస్, బిక్కు నాయక్, కోరా రాంసింగ్, కిన్నెర హరికృష్ణ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు గాంధీజీ విద్యార్థులు

నవతెలంగాణ-చండూరు



ఈనెల 1న నల్గొండ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియం నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్.జి.ఎఫ్) ఆధ్వర్యంలో 67వ ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి పాఠశాలల కరాటే సెలక్షన్స్- 2023లో స్థానిక గాంధీజీ విద్యాసంస్థల విద్యార్థులు 17 మంది పాల్గొనగా 4గురు విద్యార్థులు మొగుదాల శ్రీనిధి (అండర్ -14), కె. అశ్విని (అండర్ -17), ఎం.డి. జోహాఫ్సీన్ (అండర్ -14), సిహెచ్ విష్ణు (అండర్ -14) లు రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం గాంధీజీ విద్యాసంస్థలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు ఎంపికైన నలుగురు విద్యార్థులకు శాలువాలను కప్పి, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ చెరుపల్లి రామయ్య సత్యనారాయణ మూర్తి, కట్టెకోల వెంకటరావు, పి.ఇ.టి గణేష్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరనున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు !

నవతెలంగాణ -పెద్దవూర

నాగార్జున సాగర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు మరో మూడు నాలుగురోజుల్లో కాంగ్రెస్‌లో చేరబోతున్నట్టు విశ్వసనీయ సమాచారం. నాగార్జున సాగర్ మున్సిపల్ కౌన్సిలర్లు మొత్తం 12 మందిలో 09 మంది బీఆర్ఎస్, 03 కాంగ్రెస్ కౌన్సిలర్లు ఉన్నారు. అందులో ఎంఎల్‌ఏ వర్గం 02, ఎంఎల్‌సీ కోటిరెడ్డి వర్గం 07 గురు ఉన్నారు. అయితే కోటిరెడ్డి వర్గం కౌన్సిలర్లు మూడు, నాలుగు రోజుల్లో కాంగ్రెస్‌లో చేరనున్నట్లు తెలుస్తుంది. గత కొన్ని నెల్లుగా మున్సిపాలిటీలో రెండు వర్గాలు మధ్య ఘర్షణలు, గొడవలు జరుగుతున్నట్లు గతంలోనే వైరల్ అయింది. ఇప్పుడు వారి మధ్య గొడవలు తారస్థాయికి చేరుకుంటున్నట్లు సమాచారం. దాంతో 07 గురు కౌన్సిలర్లు జయవీర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు చర్చి జరుగుతోంది. ఇది ఇలా ఉంటే పెద్దవూర మండలంలో మరో ముగ్గురు సర్పంచులు కారుదిగి హస్తం గూటికి చేరనున్నట్లు సమాచారం. జయవీర్ నామినేష వేసే రోజున 500 మందితో చేరుతున్నట్లు సమాచారం. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యో నాటికి ఒక ఎంపీటిసితో పాటు మరో కొందరు కాంగ్రెస్ కండువా కప్పుకొనున్నారు.

నేతి విద్యాసాగర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చిట్యాల



మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామంలో శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో గురువారం దహనం చేశారు. చిరుమర్తి లింగయ్యపై విద్యాసాగర్ ఆరోపణలు, అసభ్య పదజాలంతో దూషించాడంటూ ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పొట్లపల్లి చిన్న స్వామి గౌడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చింతకింది తిరుమలయ్య, నాయకులు ముద్దసాని రమణారెడ్డి, బాలగోని రాజు గౌడ్, ఏర్పుల దామోదర్, బత్తుల శ్రీరంగం, తోటకూరి లింగస్వామి, ఏర్పుల గణేష్, చేకూరి నరేష్, చింతకింది సైదులు, ఏర్పుల సాయికుమార్, ఏదుల్ల రామిరెడ్డి, బత్తుల సాయి, గుంటోజు రమేష్, చంద్రం, తెల్సూరి లింగస్వామి, బండారి లక్ష్మయ్య, మంత్రి ప్రవీణ్, ఏర్పుల వీరేంద్ర, గుండెపురి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

నవతెలంగాణ-చిట్యాల



మండలంలోని పెద్దకాపర్తి, వెలిమినేడు గ్రామాలలో గల ఉన్నత పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, ఈసారి హాజరు శాతమును బట్టే పరీక్ష రాయటానికి వీలుంటుందని ఉపాధ్యాయులకు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు ఉదయం పూట ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. మెనూ ప్రకారంగానే మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడి ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-పెద్దవూర



అనుముల మండలం, కొత్తపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 25 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఉపసర్పంచ్ ఉడ్తురి మట్ట రెడ్డి బూరుగు పెద్ద సాంబయ్య, బూరుగు కాశయ్య, బూరుగు చిన్న సాంబయ్య, మోటమర్రి కొండలు, మధ్యల అంజయ్య, మోటమర్రి మురళి, గోరేటి వెంకటేశ్వర్లు, బూరుగు ప్రభాకర్, తుమ్మ కోటేష్, బూరుగు శేషు ,బూరుగు వెంకటేశ్వర్లు, బూరుగు వేణు, నామ మహేష్, బూరుగు రవి, పంగ మల్లికార్జున్, మేదరి శివ, తరి వేణు, అంగరాజు అశోక్, కోరే ఏసు రాజు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవాజీ వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ రావుల లింగయ్య,పంగ లక్ష్మణ్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ బొమ్మిశెట్టి ఆంజనేయులు,కొంగరి రమణయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బూడిద శేఖర్,గార్లపాటి ఎల్లయ్య,ఊర అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా జిట్ట చిన్నస్వామి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా జిట్ట చిన్నస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురువారం ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిన్న స్వామి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కే శివసేనా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేస్తానని, యువతరం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని అన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శుక్రవారం | నవంబర్ 03,2023 | www.navatelangana.com

కిన్నెర పరమేష్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండల పరిధిలోని తుమ్మల పెన్పహాడ్ జెడ్పీఎస్ఎస్‌లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కిన్నెర పరమేష్ జాతీయస్థాయిలో డాక్టరేట్ సాధించారు. జాతీయస్థాయి యుజిసి - జెఆర్ ఎఫ్ పరీక్షల్లో అర్హత సాధించి చరిత్ర విభాగంలో తెలంగాణలో కోయ జాతి - సామాజిక ,ఆర్థిక పరిస్థితులు" అనే అంశం పై ఉస్మానియా విశ్వవిద్యాలయం లో పిహెచ్ డి పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా.తమిళసై సౌందర్‌రాజన్ ఆధ్వర్యం లో ఇటీవల జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో పద్మ శ్రీ డా. శాంతను నారాయణ్ ఎడోబ్ అమెరికా సిఇవొ, మరియు ప్రొ. రవీందర్ వైస్ ఛాన్సలర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డ్ అందుకున్నారు. వీరు గ్రూప్ 1 లో సైతం సెలెక్ట్ కావడం తో పరమేష్ ను పిఆర్ టియు జిల్లా కార్యదర్శి లింగయ్య తో పాటు పలువురు ఉపాధ్యాయులు , ప్రముఖులు అభినందనలు తెలిపారు.

దళితుల, పేదల హక్కులను కాపాడాలి



● ములకలపల్లి

నవతెలంగాణ-మునగాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగంలో సంక్రమించిన హక్కులను ఉల్లంఘిస్తూ దళితులను పేదలను మోసం చే స్తున్నాయని, వారి హక్కులను కాపాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రా ములు అన్నారు. గురువారం మండలకేంద్రంలో దళితుల సమస్యలపై సంత కాల సేకరణ కార్యక్రమాన్ని బికేఎంయు జిల్లా అధ్యక్షులు రెమిడాల రాజుతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి సంతకాల సేకరణ తో డిసెంబర్ 4న చలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి కి అందించనున్నట్లు చెప్పారు. కేంద్రంలోని మోడీ సర్కార్ భారత రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి దళితుల కు ఆ రాజ్యాంగం లో కల్పించినటు వం టి హక్కులను కాల రాస్తున్నారని ఆవే దన వ్యక్తం చేశారు.డాక్టర్ బి.ఆర్ అం బేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కాపా డుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపా ధ్యక్షులు సోమవంగు జానయ్య, కెవిపి ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సై దులు,సిఐటియు మండల కన్వీనర్ బ చ్చలకూర స్వరాజ్యం, జిల్లా కమిటీ సభ్యులు ఆరె రామకృష్ణారెడ్డి,కిన్నెర వెంకన్నగడ్డం వెం కన్న, మాతంగి పుల్లయ్య ఉప్పల పిచ్చ మ్మ, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఒరుగంటి రవి,సంజీవరావు,అప్పారావు, ఎల్వీ ప్ర సాద్ పాల్గొన్నారు.

6గ్యారంటీల హామీలను ప్రజలకు వివరిస్తాం

నవతెలంగాణ -పాలకీడు

కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీలను ప్రజలకు వివరిస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుబ్బారావు అన్నారు. గురువారం పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ప్రతి 100 మంది ఓటర్లకు ఒక సమన్వయకర్తను నియమించుకొని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజు గ్రామంలో ప్రచారం చేయాలన్నారు. ఎంపీపీ గోపాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నిర్మించిన లిఫ్టులకు కనీసం మరమ్మతులు చేసే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం లేదన్నారు. సొంత ఖర్చులతో లిఫ్ట్ పనులు చేపిద్దామన్న బీఆర్ఎస్ నాయకులు అడ్డుకున్నారని ఆరోపించారు. ఎంపీటీసీ ల ఫోరమ్ మండల అధ్యక్షులు మీసాల ఉపేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ వైఫల్యాలను గడప గడపకు తీసుకువెళ్లి, కాంగ్రెస్ పార్టీ 6హామీలను అందరికీ వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీని నమ్మి మోసపోయామని, ఇప్పుడు తమలా ఎవరు మోసపోవద్దని అధికార బీఆర్ఎస్ పార్టీ నుండి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన సజ్జపురం సర్పంచ్ నరసింహరావు, కృష్ణా నాయక్, సుమన్ నాయక్, ఎంపీటీసీ విజయ వెంకట్ తెలిపారు. ఎమ్మెల్యే సైదిరెడ్డిని ఓడించాలనిగిరిజన శక్తి నాయకులు మధు నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బైరెడ్డి జితేందర్ రెడ్డి, బెల్లంకొండ నరసింహ రావు, పిన్నెల్లి ఉపేందర్ రావు, రమావత్ నీమా నాయక్, గుత్తికొండ భూపాల్ రెడ్డి, మహ్మద్ ఖాసీం,వాజిద్,శ్రీకాంత్,సందీప్, భాస్కర్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జంగాలగూడెం సమస్యలను పరిష్కరించని ప్రజాప్రతినిధులు



●ఏఐఎఫ్‌బి అభ్యర్థి పిల్లుట్ల రఘు

నవతెలంగాణ- హుజూర్‌నగర్

పట్టణ సమీపంలోని జంగాలగూడెంలో 20 ఏండ్లుగా పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారని వారి సమస్యలను ప్రస్తుత ఎమ్మెల్యే సైదిరెడ్డి , గతంలో ఎమ్మెల్యేగా పనిచేసే ప్రస్తుత ఎంపీగా ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి పరిష్కరించలేదని ఏఐఎఫ్‌బి అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. గురువారం జంగాల గూడెం కారణమైన సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంత ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్లనే ఈ కాలనీలో సమస్యలు పరిష్కారం కావడం లేదని ఈ కాలనీవాసులకు ప్రభుత్వం నుండి ఇళ్ల స్థలాల పట్టాలు రావటం లేదని విమర్శించారు. తననుఎమ్మెల్యేగా ఈ ఎన్నికల్లో గెలిపించినట్లయితే జంగాలగూడెం సమస్యలను వెంటనే పరిష్కరిస్తానన్నారు. అనంతరం ఆ పార్టీ కార్యాలయంలో మేళ్లచెరువు చెందిన ఎస్సీ, ఎస్టీ బీసీ ఓసి ముస్లిం క్రిస్టియన్ మైనారిటీ కి సంబంధించిన 70 కుటుంబాలు ఆదేవిధంగా గోపాలపురం గ్రామానికి చెందిన యాభై కుటుంబాలు పార్టీలో చేరాయి.

'సంక్షేమ పథకాలే కిషోర్‌ని గెలిపిస్తాయి'

నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ బి ఆర్ ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్ ను వరుసగా మూడవసారి గెలిపిస్తాయని పీఏసీఎస్ కనకటి వెంకన్న గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆసరా పింఛన్ రెండు వందల నుండి 3000 వరకు పెంచిన ఘనత దేశంలో సీఎం కేసీఆర్ కే దక్కిందని అన్నారు. రైతుబంధు రైతు బీమా, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి వంటి అనేక పథకాలను అమలు చేసి బంగారు తెలంగాణ మారుస్తున్నారని పేర్కొన్నారు.గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసిన ఘనత కిషోర్ కే దక్కిందని ఈసారి కూడా కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్ ని గెలిపించాలని కోరారు.

చేనేత సహకార సంఘం పరిశీలన

నవతెలంగాణ-తిరుమలగిరి



నల్గొండ ,సూర్యాపేట చేనేత అండ్ జౌళీ శాఖ సహాయ సంచాలకులు ద్వారక్ చేస్తున్న సాధారణ తనిఖీలో భాగంగా గురువారం తిరుమలగిరి మండలం చేనేత సహకార సంఘాన్ని పరిశీలించారు.సంఘం యొక్క సమస్యలు,ఆర్థిక పరిస్థితులను సభ్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రభుత్వం అందించే పథకాలు చేనేత చేయూత,చేనేత మిత్ర,చేనేత భీమా అందరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట సూర్యాపేట ఫీల్డ్ ఆఫీసర్ ఎ డి ఓ గోపాల్ ఉన్నారు.ఈ సందర్భంగా చేనేత కార్మికులు వారిని సాదరముగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో చేనేత సంఘం సమన్వయ కర్త వంగరి బ్రహ్మం నేత,సంఘ నాయకులు మద్దూరి వెంకటయ్య,వంగరి సోమ కృష్ణ,చిలుకమారి యాదగిరి,మద్దూరి కృష్ణమూర్తి,వంగరి సోమయ్య,వీరబతిని మల్లయ్య,మద్దూరి ఉమేష్,మద్దూరి శేఖర్,ఎనగందుల రవి,మద్దూరి వెంకన్న,అమృతం రాజు,వంగరి సత్యనారాయణ,మంచే అంబాదాస్,వంగరి కోటయ్య,చిలుకమారి జయ రాములు,అక్కల ఉప్పలయ్య,వంగరి రమేష్,రాపోలు కొండయ్య,వీరబతిని మురళి ,వంగరి ఉపేందర్,కోట రాములు,కోట సిద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాష్ట్ర నాయకులు తొండపు సతీష్ రాజీనామా

నవతెలంగాణ -కోదాడరూరల్

టీడీపీ రాష్ట్ర నాయకులు కాపుగల్లు మాజీ సర్పంచ్ తొండపు సతీష్ కుమార్ కార్యకర్తల అభిప్రాయం మేరకు ఆ పార్టీకి రాజీనామా చేశారు. గురువారం మండలం కాపుగల్లు గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కార్యకర్తల అభిప్రాయం మేరకు వారి సూచనలతో రాజీనామా చేసినట్లు ప్రకటించారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో భారీ సంఖ్యలో తమ అనుచర వర్గంతో పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. కాంగ్రెస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఆ పార్టీలో తమ అనుచరులతో చేరబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కొప్పూరి శిరీష నరసింహారావు, రైతు సంఘం ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరావు, ముత్తవరపు బాబురావు, పొంగులూరి రమేష్ ,నల్లూరి రమేష్, తేజల్లే కోటి , జిల్లా వేణు, శంకర్రావు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలి

● డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-చివ్వేంల

రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని సూర్యాపేట డిఎస్పి నాగభూషణం అన్నారు. గురువారం చివ్వేంల, కుడకుడ గ్రామాలలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలీస్ కవాతు (ఫ్లాగ్ మార్చ్)నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ నాగభూషణం మాట్లాడుతూ ఎన్నికల నియమావళి పట్ల పౌరులు అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ అశోక్ రెడ్డి, ఎస్సైలు విష్ణుమూర్తి, సాయిరాం, వెంకట్ రెడ్డి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో పోటీ చేస్తానని చికూరి లీలావతి ప్రకటన

నవతెలంగాణ -హుజూర్‌నగర్

విన్నపం పోరాటం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు గోపాలపురం గ్రామానికి చెందిన చీకూరి లీలావతి వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా మిత్రుల శ్రేయోభిలాషుల కోరిక మేరకు పోటీ చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటివరకు తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళాను అన్నారు ప్రధానంగా మహిళల సమస్యలు రాజకీయ సమస్యల పరిష్కారానికి తాను ఎన్నికల్లో నిలబడుతున్నట్లు తెలిపారు బీసీ బిడ్డని అయిన తనను నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపించాలన్నారు.

మహిళల అక్రమ రవాణా మానవాళికి వ్యతిరేకం

నవతెలంగాణ-తుంగతుర్తి



మానవ అక్రమ రవాణా మానవాళికి వ్యతిరేకమని ఇది చాలా ప్రమాదకరమని ప్రజ్వల సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ అక్రమ రవాణా అనేది ప్రపంచంలో అతిపెద్ద నేరంగా ఉందని ప్రతి రోజు ఎంతో మంది అమ్మాయిలు మహిళలు దీనికి గురి అవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగి ఉండాలని, ముఖ్యంగా ఉద్యోగం, సినిమా అవకాశాల ద్వారా మోసం చేసి విదేశాలకు అమ్ముతున్నారని అన్నారు. గత 28 సంవత్సరాలుగా పద్మశ్రీ డాక్టర్ సునీత కృష్ణన్ ఆధ్వర్యంలో మహిళల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందన్నారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి మెసేజ్ గాని కాల్స్ గాని వచ్చినప్పుడు 1930 నెంబర్ కి సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నీలారాణి, శివకుమార్ ,సరిత, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతకు అండగా నిలవాలి

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభివృద్ధి ప్రదాత మంత్రి జగదీష్ రెడ్డికి గ్రామ ప్రజలు అండగా నిలచి హ్యాట్రిక్ విజయంలో ప్రజలు భాగస్వాములు కావాలని సూర్యాపేట జడ్పిటిసి జీడి బిక్షం పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని కాసరబాద గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. గత పాలకుల పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. కాసరబాద గ్రామానికి కోట్ల నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసిన ఘనత మంత్రి జగదీష్ రెడ్డికి దక్కిందని కాసరబాద గ్రామాన్ని కంటికి రెప్పల చూసుకునే బాధ్యత బీఆర్ఎస్ పార్టీదేనని అన్నారు. ఓటర్ల కాళ్ళు మొక్కుతూ మంత్రి జగదీష్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని జెడ్పిటిసి జీడి బిక్షం అభ్యర్థిస్తున్న సన్నివేశం గ్రామస్తులను ఆశ్చర్యానికి గురి చేసింది.. మంత్రి జగదీష్ రెడ్డికే మా మద్దతని గ్రామస్తులందరూ ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లు రేణుక నరేష్, ఎంపీటీసీ బంటు నాగమ్మ సైదులు, మాజీ డైరెక్టర్ శంకరమద్ది రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రాచకొండ నాగరాజు, నిమ్మనకోటి నాగరాజు, బంటు చందు, కొమిరిశెట్టి శ్రవణ్, కంచోజు మహేష్, వెంకన్న,సతీష్, శంకర్,సైదులు. సుధాకర్, రమేష్, గోపయ్య,సైదులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

కేసీఆర్ నమ్మండి.. నన్ను ఆశీర్వదించండి

• పైళ్ల శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-భూదన్‌పోచంపల్లి



గత తొమ్మిది సంవత్సరాల కాలంలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ పేద ప్రజల పక్షాన నిలిచిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి మరొకసారి అవకాశం ఇవ్వాలని భువనగిరి అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి ప్రజలను కోరారు. గురువారం మండలంలోని గౌస్ కొండ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడుతూ పోచంపల్లి అభివృద్ధిని చూసి నన్ను ఆశీర్వదించాలని కోరారు. గతంలో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదని గత తొమ్మిది సంవత్సరాల కాలంలో ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు వాకిటి జంగారెడ్డి, ఆధ్వర్యంలో 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే గులాబికండువగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దోసపాటి కృష్ణ, కొయ్యడినరసింహ, బాలరాజ్, లింగాల శంకర్,ఉషయ్య, పద్మయ్య, దుబ్బాక ఐలయ్య, మల్లేష్,రాజు, ప్రకాష్ రెడ్డి,యుద్ధం రెడ్డి, భాను,శ్రీను,వెంకటేష్, యాదయ్య ఉన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేశం మండల పార్టీ అధ్యక్షులు వాటి సుధాకర్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని దుపహాడ్, లింగాల గ్రామాల నుండి సూర్యాపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో గురువారం మండల కేంద్రంలో సత్యా గార్డెన్ లో భారీగా చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మేనిఫెస్టోను వివరించి, గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను వివరించాలని, మళ్ళీ అధికారంలోకి వస్తే ఎలా అభివృద్ధి చేస్తామని విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా మండలి డైరెక్టర్ ఒంటెద్దు నరసింహారెడ్డి, ఎంపీపీ నెమ్మాది భిక్షం, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ పార్టీ అధ్యక్షులు వికలాంగుల జిల్లా మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన యువకులు భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి సమక్షంలో సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీ పథకాల కార్డును ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో ముఖ్యంగా ప్రజలు యువత కాంగ్రెస్ పార్టీలోకి అకర్షితులవుతున్నారని తెలిపారు. పేదల పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. భువనగిరి సమస్యలపై ఏనాడు కూడా ఈ ప్రాంత ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడిన సందర్భాలు లేవని గుర్తు చేశారు. మన నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే మనం ఆలోచించి చెయ్యి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో గందమల్ల శ్రీకాంత్, గడ్డం యాదగిరి, పల్లర్ల మల్లయ్య, కొండమాడుగు సాయిలు, బాల్ రెడ్డి, కనుకుంట్ల నర్సింహా, గందమల్ల బాలరాజు, సుధాకర్ స్వామీ, గడ్డం రాజు, మల్లేష్, రాంపల్లి రాజు, పుల్లెల సాయి, ఎడ్ల మధులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎడ్ల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి కొండ అబ్బయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

చిరుమర్తిపై అనుచిత వ్యాఖ్యలకు ఖండన

నవతెలంగాణ-నకిరేకల్



టిఆర్ఎస్ నకరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య పై శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మారపాక నరేందర్ మాట్లాడుతూ 24 గంటల్లోగా నేతి విద్యాసాగర్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పక్షాన చిరుమర్తికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు నకరికంటి అంజయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్, మేడి నర్సింహ, జాతీయ ప్రధాన కార్యదర్శి నక్క కృష్ణ, జాతీయ కార్యదర్శి చింత సైదులు, నాయకులు మునుగోటి ఉత్తరయ్య, చింత లక్ష్మణ్, సిరిపంగి రామలింగయ్య, కందికంటి యాదగిరి, మల్లేష్, మేడి స్వామి పాల్గొన్నారు.

అసెంబ్లీలో నిద్రపోయేటోడు అవసరమా ?

• ఉపఎన్నికలో వందమంది ఎమ్మెల్యేలు వందల కోట్లను వెదజల్లి గెలిచినా.. నైతిక విజయం నాదే
• నమ్ముకున్న ప్రజలకు న్యాయం చేయాలన్నదే నా లక్ష్యం
• రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
• మునుగోడు నియోజవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో అడగమని మునుగోడు ప్రజలు పంపితే అసెంబ్లీకి పోయి నిద్రపోయే ఎమ్మెల్యే మునుగోడు నియోజవర్గ ప్రజలకు అవసరమా అని మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కెసిఆర్ నియంతృత పాలను అంతం చేయాలనే ఉప ఎన్నిక తెస్తే వందమంది ఎమ్మెల్యేలు , మంత్రులతో వచ్చి వందల కోట్లను వెదజల్లి తమపై యుద్ధం చేసిన మునుగోడు నియోజకవర్గ ప్రజలు 87 వేల ఓట్లు వేసి నైతిక విజయాన్ని అందించిన ప్రజల కు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఏంరా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు ఆశించిన టికెట్టు రాకపోయినా కాంగ్రెస్ లోనే కష్టపడుతున్నారు కానీ 16 నెలలు పనిచేసిన చలమల కృష్ణారెడ్డి టికెట్ రాలేదని పార్టీ మారడం సరైంది కాదని అన్నారు. వివిధ గ్రామాల సర్పంచ్ ఎంపీటీసీ వివిధ పార్టీ సీనియర్ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగొని సత్యం, మండల సీనియర్ నాయకులు నన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి , సర్పంచ్ జాల ఎంకన్న యాదవ్, మాజీ ఎంపీటీసీ జిట్టగోని యాదయ్య , మాజీ సర్పంచులు బూడిద లింగయ్యా యాదవ్, పాలకూరి యాదయ్య గౌడ్, దేశిడి యాదయ్య గౌడ్, మాజీ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్ ఉన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా



• ప్రగతి యాత్రలో నల్లమోతు భాస్కరరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని షాబు నగర్, గాంధీనగర్, రాంనగర్, తాలగడ్డ, చైతన్య నగర్ ప్రాంతాలలో ప్రగతి యాత్ర నిర్వహించి మాట్లాడారు. పట్టణ ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని బస్తీ దవఖానాలు ఏర్పాటుచేసి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేశామన్నారు అన్ని వార్డులలో రోడ్లు లైట్లు ఏర్పాటు చేశామని మరోసారి ఆశీర్వదించినట్లయితే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరు నగర్ భార్గవ్, వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తిరునగర్ నాగలక్ష్మి ఆయా వార్డుల కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్యను గెలిపించండి



నవతెలంగాణలి-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో గురువారం నకిరేకల్ పట్టణంలోని 18 వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. వృత్తిదారుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని గెలిపించినట్లయితే మరిన్ని పథకాలు ప్రవేశపెడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు జిల్లా కోఆర్డినేటర్ దైదపరమేశం, 18 వ వార్డు నాయకులు దైద సుందర్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రజలందరూ సుఖ, సంతోషాలతో జీవించాలి

• ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి


నవతెలంగాణ- చింతలపాలెం



నియోజకవర్గ ప్రజలందరూ సుఖ, సంతోషాలతో జీవించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో శానంపూడి సైదిరెడ్డి-రజిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహస్ర నామ గణపతి పూజ, హోమం నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, ఆశీర్వచనాలు అందించారు. స్వామివారి కండువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలతో జీవించాలని, ప్రజలు రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని ఈ నెల నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో అఖండ విజయం సాధించాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అదే గ్రామంలో పలు పార్టీల నుండి 30 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కే పార్టీలో చేరిన వారిలో ముఖ్యులు పోటు చిన్న బచ్చయ్య, పొల్లా కృష్ణారెడ్డి, బ్రహ్మారెడ్డి, మార్తాల సైదులు, సరిమల్ల కోటిరెడ్డి, పోటు లింగప్రసాద్, పెద బచ్చయ్య, మీగడ నాగరాజు, తవనం మోహన్ రెడ్డి, కృష్ణయ్య, వీరాంజనేయ రెడ్డి, మంచికంటి అచ్చిరెడ్డి, లోకేశ్వర్ రావు, పలువురు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

పోరు షురూ

• నామినేషన్లకు ముహుర్తాలు చూసుకుంటున్న అభ్యర్థులు,
• 9 వ తేదీన ఏకాదశిన భారీగా నామినేషన్ల దాఖలు, • అఫిడవిట్ల తయారీలో నిమగ్నమైన క్యాండిడేట్స్, • ఖరారు కానీ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా, • ఆశావహుల్లో కొనసాగుతున్న ఉత్కంఠ



నవతెలంగాణ-సూర్యాపేట

అసెంబ్లీ ఎన్నికల తొలి ఘట్టం నేడు ప్రారంభం కానున్నది. నేటి నామినేషన్లను స్వీకరించనున్నారు. కాగా ఎన్నికల షెడ్యూల్ లో ముఖ్యమైన తేదీల ప్రకారం..నోటిఫికేషన్ 3 వ తేదీ నుండి నామినేషన్లు ప్రారంభమై 10 వ తేదీ వరకు ముగుస్తుంది. 13 వ తేదీన నామినేషన్ల పరిశీలన,15 న నామినేషన్ల ఉపసంహరణ,30 వ తేదీన పోలింగ్ జరుగనున్నదని డిసెంబర్ మూడవ తేదీన కౌంటింగ్, అదే రోజు ఫలితాలు వెలువడుతాయని ఎలక్షన్ కమిషన్ వెల్లడించిన విషయం తెల్సిందే. ఈ క్రమంలో అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల బరిలోకి నిలిపే అభ్యర్థుల విషయంలోనూ, ఎప్పుడు ఎవరు నామినేషన్లు దాఖలు చేయాలనే అంశంపైన పెద్ద ఎత్తున దృష్టి సారించాయి. అంతేకాదు ఇప్పుడు తమ జాతకం ఎలా ఉంది? ఏ సమయంలో నామినేషన్ వెయ్యాలి? ఎప్పుడు ప్రచారం మొదలు పెట్టాలి? వంటి అనేక విషయాలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నారు.కాగా మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్లను రిటర్నింగ్ అధికారులు స్వీకరిస్తారు. అయితే మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి ఏ రోజు మంచిది అని తెలుసుకోవడానికి ఇప్పటికే అభ్యర్థులు జ్యోతిష్య శాస్త్ర నిపుణుల వద్దకు పరుగులు పెడుతున్నారు.అయితే ఈ నెలలో 3, 4, 8, 9 తేదీలు నామినేషన్లు దాఖలు చేయడానికి బాగా ఉంటాయని, ఈ నాలుగు తేదీలే భేషుగ్గా ఉన్నాయని పండితులు చెబుతున్నారు. ఈ నాలుగు రోజులు తిథి, నక్షత్ర బలం రీత్యా బాగా ఉన్నాయని పండితులు చెబుతున్నారు. కాగా సీఎం కెసిఆర్ కూడా తిథి, నక్షత్ర బలం చూసుకుని వేద పండితుల సూచన మేరకు కలిసి వచ్చే ఉత్తర నక్షత్రంతో కూడిన 9వ తేదీన కేసీఆర్ అటు గజ్వేల్ లోను, ఇటు కామారెడ్డి లోను రెండు చోట్ల నామినేషన్లను దాఖలు చేయనున్నారు. ఆ రోజే ఆయనకు కలిసొచ్చే రోజుగా పండితులు సూచించారు. ఇదిలావుండగా జిల్లాలోని అభ్యర్థులు నామినేషన్ల సమర్పణకు సిద్ధమవుతున్నారు. వారం రోజుల్లో కేవలం మూడు,నాలుగు రోజులు మాత్రమే మంచి ముహూర్తాలు ఉండడంతో అభ్యర్థులు తమ జన్మ నక్షత్రం ఆధారంగానే ఏ రోజు నామినేషన్ వేస్తే కలిసివస్తుందనే విషయంపై జ్యోతిష్యులను సంప్రదిస్తున్నారు. ప్రధానంగా మెజార్టీ అభ్యర్థులు 9 వ తేదీ ఏకాదశి నాడు నామినేషన్లు వేసేందుకు సిద్ధపడుతున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ నుండి సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలకు అభ్యర్థులు నేటికి కూడా ఖరారు కాకపోవడంతో ఆశావహుల్లో ఇంకా ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. బి.ఆర్.యస్ అభ్యర్థులలో సూర్యాపేట నుండి మంత్రి జగదీష్ రెడ్డి,తుంగతుర్తి నుంచి గాదరి కిషోర్,కోదాడ బొల్లం మల్లయ్య యాదవ్,హుజుర్ నగర్ నుండి సైదిరెడ్డి లు నామినేషన్లు వేసేందుకు సిద్ధపడుతున్నారు. అదేవిధంగా సూర్యాపేట నుండి బీఎస్పీ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్,బీజేపీ నుండి సంకినేని వెంకటేశ్వరావు లు తమ జాతకుల ప్రకారం మంచిరోజులు చూసుకొని నామినేషన్లు వేయనున్నారు. కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థులో కోదాడ నుండి పద్మావతి, హుజుర్ నగర్ నుండి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు నామినేషన్లు వేయనున్నారు. 10 వ తేదీ వరకు నామినేషన్ పత్రాలను అధికారులు స్వీకరించనున్నారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేయాల్సి ఉంటుంది. నామిని ఖాళీలు పూరించాలి. అదేవిధంగా వాటికి ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా జత చేయాలి. నామినేషన్ దాఖలు చేసే సమయంలో అభ్యర్థి తో పాటు మరో నలుగురిని మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి అనుమతిస్తారు. ఇక నామినేషన్ పర్వంతో రాజకీయాలు ఒక్కసారిగా మారనున్నాయి. అసంతృప్తులు, కప్పదాట్లు, బుజ్జగింపులు, ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు తాయిలాలు, పార్టీ అధినేతల ప్రచార పర్వాలతో రాజకీయం రంజుగా మారనున్నది. ఇప్పటికే పలువురు అభ్యర్థులు ప్రచారంలో ఉండగా కాంగ్రెస్ మాత్రం మిగిలిన రెండు నియోజకవర్గాలకు అభ్యర్థుల ప్రకటన నేడు, రేపు అంటూ ఊరిస్తుంది. నామినేషన్ల పర్వం ప్రారంభమైతే బరిలో ఉండే అభ్యర్థులు ఎవరనేది కూడా తేల నున్నది. ఇప్పటికే అభ్యర్థులు నియోజకవర్గాలలో పర్యటనలతో ప్రచారం చేస్తున్నారు. గతం కంటే తీవ్రమైన పోటీ నెలకొన్న దృష్ట్యా ఎన్నికలను నిబంధనల మేరకు ప్రశాంతంగా పారదర్శకంగా నిర్వహించడానికి జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తుంది. ఆదివారం 5 వ తేదీన సెలవు రోజు మినహా మిగతా రోజుల్లో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు తమ నామినేషన్లు దాఖలు చేయవచ్చు. గుర్తింపు పొందిన జాతీయ రాష్ట్ర రాజకీయ పార్టీల నుండి పోటీచేసే అభ్యర్థులు తమ నామినేషన్లను పోటీచేసే నియోజకవర్గ పరిధిలోని ఓటరు ప్రతిపాదించవచ్చు. పోటీచేసే ఇతరులు గానీ రిజిస్టర్ రాజకీయ పార్టీల అభ్యర్థులు కానీ పది మందితో ఓటర్లతో ప్రతిపాదించాల్సి ఉంటుంది. కార్యాలయ పరిసరాల్లో వంద మీటర్ల వరకు కేవలం మూడు వాహనాలు మాత్రమే అనుమతిస్తారు. నామినేషన్ పత్రాలను సంబంధిత రిటర్నింగ్ కార్యాలయంలో ఉచితంగా అందజేస్తారు. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం ఉంది. నామినేషన్ పత్రం లోని అన్ని రకాల కాలం తప్పనిసరిగా పూరించాలి. వర్తించని అంశాలను వర్తించవని రాయాలి. ఖాళీగా గాని డాష్ కానీ పెట్టడానికి వీల్లేదని అధికారులు పేర్కొంటున్నారు. అభ్యర్థులు తమ నామినేషన్లను తో పాటు నేర చరిత్ర కేసుల వివరాలు వెల్లడించాల్సి ఉంటుంది. అదేవిధంగా ఈ వివరాలను మూడు సార్లు ప్రముఖ దినపత్రికలలో ప్రచురించాల్సి ఉంటుంది. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలతోపాటు పదివేల రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫారం 26 నోటరైజ్డ్ అఫిడవిట్ ను అన్ని కాలమ్స్ నింపాల్సి ఉంటుంది. నామినేషన్ వేయడానికి 48 గంటల ముందే జాతీయ బ్యాంకు లో తన పేరున ప్రత్యేకమైన ఖాతాను ఓపెన్ చేయాల్సి ఉంటుంది. ఎన్నికల వ్యయం ఇకనుండి ఈ ఖాతా నుండి నిర్వహించాల్సి ఉంటుంది. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొత్తం సీసీ కెమెరాల్లో చిత్రీకరించనున్నారు. పారదర్శకంగా ఎలాంటి వివాదాలకు అవకాశం లేకుండా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకట్రావు యాదవ్ ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తుంది.

బీసీ బిడ్డగా మునుగోడును అభివృద్ధి చేస్తా!

• బీఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకరచారి

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

బీసీ బిడ్డగా గెలిపిస్తే మునుగోడును అభివృద్ధి చేసి చూపిస్తానని బీఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకరచారి అన్నారు. గురువారం నవతెలంగాణ ముఖాముఖిలో మాట్లాడారు..

బహుజనుల రాజ్యం సాధ్యమవుతుందనుకుంటున్నారా?

నూటికి 80 శాతం గా ఉన్న బహుజనులు తలుచుకుంటే బహుజనుల రాజ్యం అసాధ్యం అనేది కాదు.60 ఏళ్లుగా అగ్రకుల నాయకులు బహుజన బిడ్డలను మద్యానికి,డబ్బులకు దాసోహం చేసి అధికారం చలాఇస్తున్నారు.ఇప్పటివరకు మునుగోడు ప్రాంతాన్ని పాలించిన అగ్రకుల నాయకులంతా బహుజనులను రాజకీయాలకు దూరం చేసింద్రు.తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెచ్చిన మార్పు వల్ల కుల సంఘాలు,బీసీ బిడ్డలు చైతన్యవంతులయ్యారు.రాజ్యాంగం ప్రకారం అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని బడుగు బలహీన వర్గాల అభ్యర్థులను గెలిపించాలి. మునుగోడలో 60 ఏళ్లుగా అగ్రకుల నాయకుల ఆధిపత్యమే కొనసాగుతుంది. నూటికి 80 శాతం గా ఉన్న బీసీలు అనగదొక్క బడుతున్నారు.అభివృద్ధి జరగడం లేదు.ఆయా పార్టీల నుంచి పోటీ చేసే అగ్రకుల నాయకులంతా వారి కాంట్రాక్టుల కోసం వారి బినామీ ఆస్తులు ను కాపాడుకునేందుకు వారి అక్రమ వ్యాపారాలు రక్షించుకునేందుకే రాజకీయాలు చేస్తుంద్రు.బీసీలు ఇది గమనించాలి. ఓటుతోనే వారికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. అగ్రకుల నాయకులు పదవుల కోసం ఎన్ని పార్టీలనైనా మారడానికి సిద్ధంగా అవుతారు. అందుకు రాజగోపాల్ రెడ్డి,చలమల కృష్ణారెడ్డి నిలువెత్తు సాక్ష్యం

బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసిందనుకుంటున్నారా?

బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందింది.నియోజకవర్గంలో 3వేల మంది రేషన్ కార్డులకు,4 వేలమంది పెన్షన్లు దరఖాస్తులు చేసుకొని ఎదురుచూస్తున్నారు. రేషన్ కార్డులు,వృద్ధాప్య పెన్షన్లు లేక ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే దిక్కులేదు.దళిత బంధు,గృహ లక్ష్మీ పథకాలు ఆ పార్టీ కార్యకర్తలకే ఇస్తున్నారు. నిజమైన పేదలకు తీరని అన్యాయం జరుగుతుంది.ఆ పథకాలే వారి మెడకు చుట్టుకొనున్నాయి.

బీఆర్ఎస్ మునుగోడు ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తి చేశారా?

మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం మొత్తం నియోజకవర్గంలో తీస్తావేసింది.అనేక హామీలు ఇచ్చారు. రూ.570 కోట్లతో అభివృద్ధి చేశామని చెప్తున్నారు.కానీ నేటికీ సోలిపురం బ్రిడ్జి పూర్తి కాలేదు.చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాల రాలేదు.ఆర్డీవో ఆఫీస్ కు దిశా నిర్దేశం లేదు.చర్లగూడెం ప్రాజెక్టు పూర్తి చేయలేదు.వంద పడకల ఆసుపత్రిలో డాక్టర్లే లేరు. దేవలమ్మ నాగారం రోడ్డు గోడల పూత మాదిరి అయింది.ఇట్లాంటి మోసపూరిత వాగ్దానాలు మళ్లీ చేస్తున్నారు.

రాజగోపాల్ రెడ్డి రాజకీయ మార్పు పై మీ అభిప్రాయం ఏంటి?

రాజగోపాల్ రెడ్డిది దుర్మార్గమైన వ్యక్తిత్వం స్వార్థం కోసం,కాంట్రాక్టుల కోసం నమ్మిన ఓటర్లను నట్టేట ముంచిపోయే వ్యక్తి.బిజెపి రూ .18 వేల కోట్ల కాంట్రాక్టులు ఇవ్వగానే ప్రజలు కల్పించిన ఎమ్మెల్యే పదవిని అమ్ముకుండు.కర్ణాటకలో కాంట్రాక్టులు ఇస్తామనగానే బిజెపి జెండాను కిందేసి తిరిగి కాంగ్రెస్ లోకి వచ్చిండు.ఆయనకు ప్రజా సమస్యలు గానీ నియోజక వర్గం అభివృద్ధి గాని అవసరం వ్యక్తిగత అభివృద్ధి కాంట్రాక్టే ముఖ్యం అట్లాంటి వ్యక్తికి బడుగు బలహీన వర్గాల ప్రజలు ఓట్లేయొద్దని విజ్ఞప్తి చేస్తున్న.

బీఎస్పీలో అసమ్మతి గలాలు వినిపిస్తున్న ఏమంటారు?

బీఎస్పీలో అసమ్మత అనేది లేనేలేదు. ధనంజయ అనే వ్యక్తి కొంతమంది కిరాయి మనుషులని తీసుకొచ్చి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కొంత అల్లరి చేసే ప్రయత్నం చేశారు.ఆయన స్థానికుడు కాదు.2013 నుంచి తాను నియోజకవర్గంలో తిరుగుతూ 102 బూత్ కమిటీలను నియమించుకొని ప్రజలతో మమేకమై పనిచేస్తున్న.నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న వారి సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తున్నా.



మునుగోడులో బీఎస్పీ గెలిచే అవకాశం ఉందా?

మునుగోడులో బీఎస్పీ అభ్యర్థినే బీఎస్పీ అభ్యర్థి ఓడితే ప్రజలు ఓడినట్టే. నూటికి 80 శాతం ఓట్లు ఉన్న బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల ప్రతినిధిగా బరిలో నిలిచాను.నూటికి 5 శాతం ఓట్లు ఉన్న సామాజిక వర్గాల నుంచి ముగ్గురు బరిలో ఉన్నారు. బహుజనులందరూ ఆలోచించి ఓటు వేస్తే నేను కచ్చితంగా గెలుస్తాను. రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కును దనానికి మధ్యనికి అమ్ముకోకుండా సమాజంలో ఎక్కువ వర్గంగా ఉన్న బడుగు బలహీన వర్గాలకు చెందిన వ్యక్తులందరూ తనకు ఓటేసి గెలిపిస్తారని ఆశిస్తున్నా.

గెలిస్తే నియోజకవర్గానికి మీరేం చేస్తారు?

నన్ను గెలిపిస్తే నాణ్యమైన విద్య,వైద్య సదుపాయంతో పాటు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు నియోజకవర్గ ప్రజలందరికీ కల్పించేందుకు గలాన్ని శాసనసభలో వినిపిస్తా.నియోజకవర్గానికి చెందిన పేద విద్యార్థులకు ప్రతి సంవత్సరం 1000 మంది చొప్పున ఉచితంగా విదేశీ విద్య సౌకర్యం కల్పిస్తా.నియోజకవర్గంలో ముఖ్యంగా నారాయణపురం మండలంలో గిరిజన ప్రాంతాల్లో పైరవీలతో పనిచేస్తున్న సొంత వ్యాపారాలు నిర్వహించుకుంటున్న అగ్రకులాలకు చెందిన ఉపాధ్యాయులను బదిలీ చేయిస్తా.గిరిజన బిడ్డలకు చదువు చెప్పావు మంచి ఉపాధ్యాయులను రప్పిస్తా. గిరిజన తండాల నుంచి వలసలు పోయి హైదరాబాదులో హెూటల్లో పని చేస్తూ గిరిజనులను తిరిగి నియోజకవర్గానికి తీసుకువస్తా.నియోజకవర్గ స్థాయిలో ఒక కుటీర పరిశ్రమయను ఏర్పాటు చేయించి ఉపాధి కల్పిస్తా .చర్లగూడెం ప్రాజెక్టు బాధితుల పక్షాన పోరాడుతా నాంపల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయిస్తా.

ఎన్నికలొచ్చే.. మర్యాద తెచ్చే

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఎన్నికలొచ్చాయి.. ఓటర్లకు ఎనలేని మర్యాదను తెచ్చిపెట్టాయి. అధికారంలో ఉన్నప్పుడు ఒకటికి రెండుసార్లు చేతులెత్తి నమస్తే పెట్టినా పట్టించుకోని, కొందరు నాయకులైతే ఎన్ని కల పుణ్యమా అని ఇప్పుడు ఓటర్లపై ఎనలేని మర్యాదను కనబరుస్తున్నారు. ఓటర్లు కంటబడ గానే చేతులెత్తి వినమ్రతగా దండాలు పెట్టడంతో పాటు అన్నా.. తమ్మీ.. అక్క.. అంటూ ఆప్యాయతతో పలకరిస్తున్నారు. గ్రామాల్లోకి ప్రచారానికి వెళ్లిన నాయకులు ప్రజల యోగక్షేమాలను తెలుసుకుంటున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నేపథ్యంలో గ్రామాల్లో పలుపార్టీల నాయకులు ఉద యాన్నే రోడ్లపైకి చేరి వచ్చి, పోయే ఓటర్లను ప్రేమతో పలకరిస్తున్నారు. ఎవరైనా మరణించిన విషయం తెలిస్తే చాలు వారి బంధు, బలగం కంటే ముందుగానే వారి ఇళ్లకు చేరుకొని అంత్యక్రియలు పూర్తయ్యేవరకు అక్కడే గడుపుతున్నారు. వివిధ పార్టీల నాయకుల ప్రవర్తనను గమనించే కొందరు ఓటర్లు. ఐదేళ్లకొసారి కాకుండా ప్రతి ఏడు ఎన్నికలు వస్తే బాగుండునని భావిస్తున్నారు.శుభకార్యాలకు లోకున్న వెళుతున్న నాయకులు ఎన్నికల నేపథ్యంలో శుభకార్యాలకు నాయకులు స్థానిక నాయకుల వద్దకు పిలువని పేరంటానికి వెళున్నారు. అశుభకార్యాలకు సైతం వెళ్తూ, తమ సానుభూతిని వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒకటికి రెండుసార్లు కలిసి ఆహ్వానించిన రానీ నాయకులు ప్రస్తుతం విషయం తెలియగానే వెంటనే శుభకార్యాలకు వస్తు, తమకు తోచిన కాడికి ఆర్థిక సహకారాన్ని అందజేస్తున్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శుక్రవారం | నవంబర్ 03, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్ లో చేరిన వలిగొండ వైస్ ఎంపీపీ



నవతెలంగాణ-భువనగిరి రూరల్

వలిగొండ మండలం సంగెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, వైస్‌చైర్మన్ ఎంపీపీ బాతరాజు ఉమా బాలనరసింహ భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఇంటింటికి ప్రచారం కార్యక్రమంలో ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అనంత రెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి , అనంతరెడ్డి లు పాల్గొన్నారు.

ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి అభివృద్ధి చేసి చూపిస్తా

బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని

నవతెలంగాణ -రామన్నపేట

బడుగు బలహీన దళిత వర్గాల బిడ్డను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శిని తెలిపారు. గురువారం రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని నిజాయితీ గల పార్టీ కి ఓట్ తో పాటు నోటు కూడా ఇవ్వాలని కోరారు. నకిరేకల్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు నిలబెట్టిన అభ్యర్థులకు మీరు ఓటు వేస్తే వారి గేటు ముందు నిలబెడతారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు మేడి సంతోష్, మండల ఉపాధక్షులు గుని రాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నర్సింహా, కార్యదర్శి బందెల అనిత, మండల మహిళ కన్వీనర్ కక్కిరేణి శిరీష, గ్రామ కన్వీనర్ నవీన్, బి ఎస్ పి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి బరిలో సీపీఐ(ఎం)

నవతెలంగాణ- భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి శాసనసభ నియోజకవర్గానికి సీపీఐ(ఎం) పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. రెండు మూడు రోజులలో అభ్యర్థి పేరు ప్రకటించనున్నారు. ఇప్పటికే రాష్ట్ర కమిటీలో పూర్తిస్థాయిలో జిల్లా కమిటీతో పలు దఫాలుగా చర్చలు జరిపి నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రంలోబీజేపీని ఆ పార్టీ అంతర్గతంగా అవగాహన కుదుర్చుకున్న బీఆర్ఎస్ ను ఓడించాలని లక్ష్యంతో సీపీఐ(ఎం) కాంగ్రెస్తో ఈ అసెంబ్లీ ఎన్నికలలో అవగాహన కుదుర్చుకోవడానికి మంతనాలు జరిపారు. కాంగ్రెస్ సరైన సమాధానం రాకపోవడంతో బుధవారం సాయంత్రం సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి గురువారం మూడు గంటల వరకు గడువు సమయం విధించారు. కాంగ్రెస్ పూర్తిస్థాయిలో వివరణ ఇవ్వకపోవడంతో 24 స్థానాలకు పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అందులో 17 పోటీ చేసే స్థానాలను ప్రకటించారు. మిగతా ఏడు స్థానాలను రెండు మూడు రోజుల్లో ప్రకటించే అవకాశముంది. ప్రకటించిన పోటీ చేసే స్థానాల్లో భువనగిరి నియోజకవర్గముంది. ఈ నియోజకవర్గంలో సీపీఐ(ఎం)కు పటిష్టమైన కార్యకర్తలు, సానుభూతిపరులు ఉన్నారు. ప్రస్తుతం భువనగిరి నియోజకవర్గంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలో నువ్వా నేనా అన్న చందంగా పోటీ నెలకొంది. ఈ తరహాలో కాంగ్రెస్‌కు సీపీఐ(ఎం) దూరం కావడంతో కాంగ్రెస్ వెనుకబడే అవకాశముంది.

గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిమాండ్‌లను సీఎం కేసీఆర్ నెరవేర్చేనా !!

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ ఉద్యమ నాయకులు ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి. సునీత , ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి.మహేందర్ రెడ్డి, కోరుతున్నట్లుగా వారి కోరికలు నెరవేరుస్తారలేక ,గతంలో లాగా మాటలకి పరిమితమవుతారా, అని ఆలేరు నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో , ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరై ప్రసంగించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే గొంగిడి సునీత తన బిడ్డ అని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆమె తన ముందు పెట్టిన డిమాండ్‌లు అన్నింటిని తప్పకుండా నెరవేరుస్తానని సీఎం కేసీఆర్ ఆలేరు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఆలేరు నియోజకవర్గం కేంద్రం లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. గొంగిడి సునీత సునాయాసంగా ఎమ్మెల్యే కాలేదని, ఆమె రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిందని చెప్పారు.సునీత ఎంతో సౌమ్యురాలని, నియోజకవర్గ ప్రజలు సమస్య చెప్పుకునేందుకు వస్తే శాంతంగా వారి సమస్యను విని పరిష్కారం చూపిస్తుందని సీఎం చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఇప్పుడు మూడోసారి అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయని, ఈ ఎన్నికల్లో కూడా గొంగిడి సునీతకు అండగా నిలిచి ఘన విజయం కట్టబెట్టాలని ఓటర్లను కోరారు. సునీత మళ్లీ గెలిస్తే ఆలేరు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు మరోవైపు ప్రభుత్వ కార్యాలయాలు ఆలేరు ప్రాంతం నుండి తరలిపోతున్నాయని, ఆలేరు నియోజకవర్గ కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని గత రెండు నెలలుగా రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు ఉద్యమిస్తున్నారు. ఆలేర్ పట్టణంలో అనేక సమస్యలు పేరుకుపోయాయని ముఖ్యమంత్రి కెసిఆర్ కి ఎందుకు కనబడలేదని ప్రశ్నిస్తున్నారు.నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు, ప్రభుత్వం ఆలేరు నియోజకవర్గంలో పరిశ్రమల కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పెదవాగు పై రిజర్వాయర్ తరహాలో నిర్మాణం చేపట్టాలని రైతులు ప్రజలు కోరుతున్నారు

బీఆర్ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-బొమ్మలరామారం

బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని,ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి గొంగడి సునీత ఎంతో కృషి చేశారని ఎంపీపీ సుధీర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ బాల్ నరసయ్య,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారాన్ని చేశారు.బీఆర్ఎస్ పార్టీ మ్యానిపెస్టోపై ఓటర్ల ప్రతిస్పందనను అడిగి తెలుసుకున్నారు.కెసీఆర్ గతంలో మ్యానిపెస్టో లో చెప్పని రైతుబంధు, రైతుభీమా, కల్యాణలక్ష్మి లాంటి స్కీంలను తీసుకువచ్చారని, ఇప్పుడు మ్యానిపెస్టో లో ఇచ్చిన హామీల పట్ల ఓటర్లు భరోసా తో ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుశంగుల సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు కుక్కుదూగు ఉపేందర్, ఉప సర్పంచ్ జూపల్లి భరత్, సెక్రెటరీ గుర్రాల లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీటీసీ మైలారం రామకృష్ణ,కుక్కుదూగు గణేష్, బండి మహేష్ గౌడ్,కట్ట శ్రీకాంత్ గౌడ్, బోనకుర మల్లేష్, శాంతి చారి,వేణు యాదవ్,కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం మసీదుగూడెం గ్రామంలో మునుగోడు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బిజెపి,కాంగ్రెస్ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలోకి గురువారం చేరారు.గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోతో ప్రచారం కొనసాగించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని మరొకసారి గెలిపించాలని కోరారు.మునుగోడు మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,మసీదుగూడెం సర్పంచి వాకిటి భూలక్ష్మమ్మ భూపాల్ రెడ్డి,బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గూడూరు నర్సిరెడ్డి,సత్తిరెడ్డి,దర్శన్ రెడ్డి,ముప్పిడి శ్రీనివాస్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ (ఎంఎల్)ఆలిండియా జనరల్ సెక్రెటరీ,సాయుధ విప్లవ ప్రతిఘటనోద్యమ నిర్మాత చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభ జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్ధన్ ,డివిజన్ కార్యదర్శి బెజారి కుమారు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గురువారం ఆ పార్టీ కార్యాలయంలో సభ్యుల సమావేశంలో మాట్లాడారు. టీ ఎన్‌జీఓ భవన్‌లో వర్ధంతి సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానులు,ప్రజలు ప్రజాస్వామిక వాదులు, యువజన,విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్‌పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేయాలని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ క్యాంపు కార్యాలయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారికి ఆయన కాంగ్రెస్‌పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉబ్బు వెంకటయ్య, 8వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్, మొగుదాల రమేశ్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, పోలోజు అనిల్‌కుమార్, రావుల స్వామి, చింతల సాయిలు, కొండూరు వెంకన్నగౌడ్, బత్తుల లింగస్వామిగౌడ్, మరో 100 మంది చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, కేతరాజు అచ్చయ్య, ముప్పిడి సైదులుగౌడ్, పందుల రాజేశ్‌గౌడ్, మల్కాపురం నర్సింహా, పెద్దగోని రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ లో 150మంది చేరిక

నవతెలంగాణ-భువనగిరి రూరల్



భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదా శ్రీనివాస్ గౌడ్ , 150 మందితో కలిసి బిఆర్ఎస్ పార్టీలో భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువా కప్పి , పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో కొంత సత్తిరెడ్డి, మాజీ వార్డ్ నెంబర్ మట్ట శ్రీను, వార్డ్ మెంబర్ గొద శ్రవణ్, చెరుకుపల్లి బుచి రెడ్డి, గోద యాదయ్య లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బోల్లేపల్లీ గ్రామ సర్పంచ్ బుచ్చిరెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొల్పుల అమరేందర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, సందెల సుధాకర్, నీల ఓంప్రకాష్ గౌడ్, చందుపట్ల మాజీ సింగిల్విండో చైర్మన్ బల్గూరి మధుసూదన్ రెడ్డి, జక్క రాఘవేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అబ్బాగాని వెంకట్ గౌడ్, ఎడ్ల సత్తి రెడ్డి, అతికం లక్ష్మీ నారాయణ, ఎడ్ల సత్తిరెడ్డి, చిందం మల్లికార్జున్, ర్యాకెల శ్రీనివాస్, జడల యాషీల్, మూలే నాగేంద్ర బాబు, కంకల మహేష్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హాట్రిక్ తథ్యం

- గొంగిడి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపొంది హ్యాట్రిక్ సాధించడం ఖాయమని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.గురువారం తుర్కపల్లి మండలం పెద్ద తండా యాదగిరి గుట్ట మండలం మల్లాపురం నుండి సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ లో చేరారు.ఈ సందర్భంగా మహేందర్రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రే వెంకటయ్య, నాయకులు కసావు శ్రీనివాస్, కర్రే బీరు మల్లయ్య ,చిన్నం బాలయ్య ,పల్లెపాటి సత్యనారాయణ పాల్గొనగా పార్టీలో చేరిన వారిలో భూక్య ప్రవీణ్ నాయక్ ,ధనావత్ రాజు నాయక్ ,బాణావత్ శ్రీకాంత్ నాయక్ ,తేజావత్ నరేష్ నాయక్ ,మంత్రి బిక్షపతి ,బరిగే ఉప్పలయ్య ,దేవరుప్పల కృష్ణ ,పిట్టల కర్ణాకర్ ,ఓరుగంటి బాలా చారి తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శుక్రవారం | నవంబర్ 03,2023 | www.navatelangana.com

సంక్షేమ పథకాలతోనే శేఖర్ రెడ్డి గెలుపు : పైళ్ల వనిత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలే ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపునకు దోహద పడతాయని ఆయన సతీమణి పైళ్ల వనిత అన్నారు. గురువారం ఆమె మండలంలోని మొగిలిపాక, అక్కంపల్లి గ్రామాల్లో శేఖర్ రెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేసి మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని, ప్రజలు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శేఖర్ రెడ్డి అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, పనుమటి మమతా నరేందర్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి,సోలిపురం సాగర్ రెడ్డి, గుడిసె రాజేశ్వరి నర్సింహా , మొగుళ్ళ శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్,మొగిలిపాక రమేష్ ,జక్కుల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే నామినేషన్ పత్రాల స్వీకరణ

- ఏర్పాట్లు పూర్తి
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ పత్రాల స్వీకరణ నేటి నుండి జరుగుతున్న దృష్ట్యా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తుంగతుర్తి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గ కేంద్రమైన తుంగతుర్తి లోనే నామినేషన్ పత్రాలు స్వీకరిస్తామని అన్నారు. ఈ మేరకు కార్యాలయంలో నిఘా నేత్రాలు. ఇంటర్నెట్ సౌకర్యం కల్పించామని అన్నారు. నామినేషన్ పత్రాలను ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రతిరోజు స్వీకరిస్తామని అన్నారు. నామినేషన్లకు



చివరి తేదీ 10వ తారీకు సాయంత్రం మూడు గంటల వరకు అన్ని పని దినాలలో స్వీకరించబడతాయని అన్నారు. జాతీయ రాష్ట్ర గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థి నామినేషన్ చేయడానికి ఒక వ్యక్తి బలపరిస్తే సరిపోతుంది, అని అన్నారు. పార్టీ పేరు రిజిస్టర్ అయి గుర్తింపు రాని మరియు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్ వేయాలంటే పదిమంది బలపరచాల్సి ఉంటుంది అని అన్నారు. ఒక వ్యక్తి నామినేషన్ వేయడానికి పదివేల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది కానీ తుంగతుర్తి నియోజకవర్గం ఎస్సీ కావున రూ.5 వేలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు .కుల ద్రవీకరణ పత్రం తప్పనిసరి అని అన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్లు మాత్రం వేయవచ్చని తెలిపారు .నామినేషన్ వేయడానికి ర్యాలీతో వచ్చే అభ్యర్థులు 100 మీటర్ల లోపు అనుమతించబడదని నామినేషన్ వేసే అభ్యర్థి తో పాటు నలుగురు మాత్రమే కార్యాలయం లోనికి అనుమతించడం జరుగుతుందన్నారు. 13వ తేదీ స్క్రూట్ ని ఉంటుందని 15వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ చివరి తేదీని తెలిపారు. 80 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఫామ్ 12 ఇవ్వబడుతుందని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో 445 మంది వృద్ధులు 3600 మంది దివ్యాంగులు ఉన్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యాదగిరి రెడ్డి,. డిప్యూటీ తాసిల్దార్ హరిచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం అరికట్టేందుకు వెరీట్ యాప్

భువనగిరి రూరల్ : ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ననుసరించి అక్రమ మద్యం అరికట్టడంలో భాగంగా మద్యం యొక్క వాస్తవికతను తెలుసుకోవడానికి వేరిట్ యాప్ రూపొందించబడిందని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేరిట్ యాప్ ద్వారా మద్యం బాటిల్ తెలంగాణ రాష్ట్రానికి చెందినదా కాదా తెలుసుకోవచ్చునని, లిక్కర్ బాటిల్ పై క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేస్తే బాటిల్ ఏ ప్రాంతానికి చెందినదో తెలుసుకోవచ్చునని, నాన్ డ్యూటీ లిక్కర్, నకిలీ లిక్కర్ తెలుసుకోవచ్చునని తెలియచేస్తూ వేరిట్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని తెలిపారు. అక్రమ గోదాములు, డంపులు, మద్యం అక్రమాలకు సంబంధించి టోల్ ఫ్రీ 1800-425-2523 నెంబరుకు ఫిర్యాదు చేయవచ్చునని ఆయన అట్టి ప్రకటనలో తెలిపారు.

పొత్తుల్లేవు.. ఒంటరిగానే... బరిలోకి సీపీఐ(ఎం)

మొదటి పేజీ తరువాయి..

స్వతంత్రంగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో పోరాటాల జిల్లాగా పేరొందిన ఉమ్మడి నల్గొండ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోనూ సీపీఐ(ఎం) బలమైన ఓటు బ్యాంకు ఉంది. ఆయా నియోజకవర్గాలలో 5000 నుంచి 30 వేల వరకు ఓటు బ్యాంకు కలిగి ఉంది. ఇప్పుడు సీపీఐ(ఎం) ఒంటరిగా పోటీ చేయడం వల్ల అన్ని నియోజకవర్గాలలో పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులకు నష్టం వాటిల్లే అవకాశముంది. పోటా పోటీగా ఉన్న అనేక నియోజవర్గాల్లో సీపీఐ(ఎం) ఓట్లు గెలుపు ,ఓటమిలను నిర్ణయించే పరిస్థితిలో ఉంది. దీంతో ప్రధానంగా పోటీపడుతున్న నల్గొండ నకిరేకల్ ,కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు నష్టం చేకూరే ప్రమాదముంది.

నేడు మిర్యాలగూడలో జిల్లా స్థాయి సమావేశం..

ఎన్నికల దృశ్య పోటీ చేసే అభ్యర్థులు ఎంపిక విషయంపై ఈనెల3న శుక్రవారం మిర్యాలగూడలో నల్గొండ జిల్లా సీపీఐ(ఎం) విస్తృతస్థాయి సమావేశం నిర్వహించనున్నారు. నందిపాడు లోని టీఎన్ఆర్ గార్డెన్లో ఈ సమావేశం జరగనుంది. దీనికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారు. ఈ సమావేశానికి నల్గొండ, మిర్యాలగూడ, నకిరేకల్, నాగార్జునసాగర్, దేవరకొండ, మునుగోడు నియోజకవర్గం మండల కమిటీ సభ్యులు ,జిల్లా కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజా సంఘాల బాధ్యులు హాజరుకావాలని జిల్లా కమిటీ కోరుతుంది. ఈ సమావేశంలో మిర్యాలగూడ నల్గొండ నకిరేకల్ నియోజకవర్గాలలో పోటీ చేసే అభ్యర్థులను నిర్ణయించి రాష్ట్ర కమిటీకి పేర్లను పంపనున్నారు.

ఎన్నికలు సజావుగా కొనసాగేందుకు... సహకారమందించాలి

మొదటి పేజీ తరువాయి..

డబ్బులు ఇతర వస్తువులపై సరిహద్దుల్లో గట్టి భద్రత చర్యలు తీసుకోవాలని. అన్ని శాఖలతో సమన్వయంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ముక్యాల చెక్పోస్ట్ రామాపురం ఎక్స్ రోడ్ చెక్ పోస్ట్ ల వద్ద గట్టి భద్రతను చేపట్టాలి అన్నారు. ఆయా శాఖల నుండి పూర్తి సమాచారం డివో జిల్లా కలెక్టర్ ఎస్పీలకు అందించాలని అన్నారు . ఆయా జిల్లాల నుండి అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి రవాణా అవుతున్న డబ్బు మద్యంతో పాటు ఇతర అంశాలపై తమ జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకట్రావు ఎస్పీ రాహుల్ హెగ్డే లు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని పరిశీలించారు. నేటి నుండి ఎమ్మెల్యే నామినేషన్ల ప్రక్రియ మొదలవుతున్న సందర్భంగా కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ కార్యాలయం సమీపంలో144 సెక్షన్ ఉంటుందని తెలిపారు. నామినేషన్లను ఉదయం 11 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్క అభ్యర్థి నియమ నిబంధనలు పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు, రెవెన్యూ ఎక్సైజ్ ,ఇన్కమ్ టాక్స్, బ్యాంకు, కమర్షియల్ టాక్స్ ,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాసనసభ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడించండి



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే శాసనసభ ఎన్నికల్లో కార్మిక వ్యతిరేక పార్టీలను ఓడించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు. గురువారం ఏఐటీయూసీ ఆలేరు నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం ఆ పార్టీ యాదగిరిగుట్ట కార్యాలయం ఆవరణలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరెటి రాములు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 ఏఐటీయూసీ ముంబయి మహా నగరంలో ఆవిర్భవించిందన్నారు .దేశంలో ఏర్పడ్డ మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని, నాటి నుంచి నేటి వరకు 104 సంవత్సరాలుగా కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేసి అనేక చుట్టాలు తీసుకురావడం జరిగిందన్నారు.సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలన్నారు.. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒరిస్సా రాష్ట్రంలో 70 వేల మంది కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేశారని అదే తరహాలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళెం కృష్ణ, సిపిఐ యాదగిరిగుట్ట బొమ్మలరామారం మండల కార్యదర్శులు జిల్లా జానకిరాములు, అన్నేమైన వెంకటేష్, నాయకులు కాలేపల్లి మహేందర్, పెరబోయిన బంగారి, సామల శోభన్ బాబు, పల్లె శ్రీనివాస్, దాసరి లక్ష్మయ్య, పెరబోయిన స్వామి, ఎర్ర సిమోన్, మూల పోచయ్య, ఎర్రం శ్రీను, టంటం, సాయినాథ్ అండాలు, ఐలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నేడే నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్ల స్వీకరణ



- రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి
- 1271 లొకేషన్ లలో 1766 పోలింగ్ కేంద్రాలు
- 100 మీటర్ల లోపు ఐదుగురికి మాత్రమే అనుమతి
- దివ్యాంగులకు, వయోవృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం
- నేటి వరకు 41.22 కోట్ల నగదు, మద్యం, ఆభరణాలు స్వాధీనం
- ఓటు హక్కును 12 రకాల గుర్తింపు కార్డులతో ఉపయోగించుకోవచ్చు
- జిల్లా ఎన్నికల అధికారి అర్వి కర్ణన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

శాసనసభ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, పోటీ చేయు అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎస్.పి.అపూర్వ రావు తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల ఏర్పాట్లు, నామినేషన్ స్వీకరణ ఏర్పాట్లపై వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలోని 86 -దేవరకొండ (ఎస్.టి.) నియోజకవర్గం లో 308, 003-బెల్లంపల్లి (ఎస్.సి.),87- నాగార్జున సాగర్ నియోజకవర్గం లో 299, 88- మిర్యాలగూడ నియోజక వర్గం లో 263, 92- నల్గొండ నియోజకవర్గం లో 284, 93-మును గోడ్ నియోజకవర్గంలో 307,

95 -నకిరేకల్ (ఎస్.సి.) నియోజకవర్గం లో 305, మొత్తంగా 1766 పోలింగ్ కేంద్రాలు 1271 లొకేషన్ లలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలో ప్రతి నియోజకవర్గం లో 5 చొప్పున ఆరు నియోజకవర్గాల్లో 30 మహిళలు నిర్వహించే పోలింగ్ స్టేషన్ లు,30 మోడల్ పోలింగ్ స్టేషన్ లు, ప్రతినియోజకవర్గం లో ఒక ది వ్యాంగులు నిర్వహించే పోలింగ్ స్టేషన్ మొత్తం 6,యువత నిర్వహించే ఆరు పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ నెల 3న నోటిఫికేషన్ విడుదల, నామినేషన్ లు స్వీకరణ,

10వ తేదీ నామినేషన్ సమర్పించేందుకు ఆఖరు తేది అని, 13న నామినేషన్ల పరిశీలన, 15 వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరణ, 30వ తేదీన పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ జరుగుతాయని, ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటాయని తెలిపారు.నవంబర్ 30 న పోలింగ్ ఆరు నియోజక వర్గాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కౌంటింగ్ డిసెంబర్ 3 న ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు.

ప్రతి రోజు ఉదయం 11 గం.ల నుండి మధ్యాహ్నం 3 గం.ల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, 86-దేవరకొండ(ఎస్.టి.) నియోజకవర్గ పరిధిలోని దేవరకొండ అర్డిఓ కార్యాలయంలో, 87-నాగార్జున సాగర్ నియోజకవర్గం పరిధిలోని నిడమానూరు తహశీల్దార్ కార్యాలయం లో, 88 - మిర్యాల గూడ నియోజక వర్గ పరిధి లో అర్డిఓ మిర్యాలగూడ కార్యాలయం లో,92- నల్గొండ నియోజక వర్గ పరిధి లో నల్గొండ అర్డిఓ కార్యాలయం లో ,93- మును గోడ్ నియోజక వర్గానికి సంబందించి చండూర్ తహశీల్దార్ కార్యాలయం లో,95-నకిరేకల్(ఎస్.సి) నియోజక వర్గానికి సంబందించి మార్కెట్ కమిటీ

తహశీల్దార్ కార్యాలయంలో, నామినేషన్లు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల అభ్యర్థులను ప్రతి పాదిస్తున్న ఒక ప్రతి పాదకులు పోటీ చేస్తున్న అభ్యర్థి నియోజ వర్గం లో ఓటర్ గా నమోదై ఉండాలని,రిజిస్టర్డ్ అయి గుర్తింపు లేని రాజకీయ పార్టీ లు,ఇండి పెండెంట్ అభ్యర్థులను ప్రతి పాదన చేస్తున్న

జిల్లాలో ఇప్పటి వరకు పోలీస్,ఎఫ్.ఎస్.టి.బృందాల ద్వారా41 కోట్ల 22 లక్షల 31 వేల 431 రూ.లు విలువ గల నగదు,మద్యం,డ్రగ్స్ ,ఆభరణాలు, వస్తువులు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా గ్రీవెన్స్ కమిటీ ద్వారా దరఖాస్తు చేసుకున్న నగదు,వస్తువులు స్వాధీనం పై కమిటీ పరిశీలించి 24 గంటల్లో రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో సిపిఐ (ఎం) నుంచి నర్సి రెడ్డి, ఏఐ ఐఎం. కు చెందిన మెయిన్, టి డిపి నుంచి మల్లికార్జున్, బిఆర్ఎస్ నుంచి పిచ్చయ్య, బిజెపి నుండి లింగ స్వామి, భూ సేకరణ స్పెషల్ కలెక్టర్ హరి సింగ్, ఎన్నికల డి. టి.విజయ్, తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉండాలి

- కాంగ్రెసు పార్టీతో పొత్తు కుదరకపోతే.. నల్లగొండ, మిర్యాలగూడ, నకిరేకల్ భరిలో సీపీఐ(ఎం)
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చట్టసభల్లో కమ్యూనిస్టు సభ్యులు ఉండాల్సిన అవసరం ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు చిట్యాల మండల కేంద్రంలో గురువారం స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన సీపీఐ(ఎం) నకిరేకల్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పాలక పక్షాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాల్ని ఎండగట్టడం కోసం కమ్యూనిస్టులు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. కమ్యూనిస్టు సభ్యులు శాసనసభలో లేకపోవడం వల్ల పేద ప్రజల గొంతు మూగబోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికలల్లో కాంగ్రెసు పార్టీతో సిపిఐఎంకు సర్దుబాటు లేకపోతే నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడెం, నకరేకల్, నల్లగొండ నియోజకవర్గాల్లో సీపీఐ(ఎం) అభ్యర్థులను పోటీ చేయడానికి సన్నద్ధమవుతుందని అన్నారు. అవకాశవాద రాజకీయాలకు పాల్పడే నాయకులకు, అవినీతికర పార్టీలకు ప్రజలు జరగబోయే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల మూడో తేదీనాడు మిర్యాలగూడలో జరిగే సిపిఎం జిల్లాస్థాయి విస్తృత సమావేశానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు , గ్రామ శాఖ కార్యదర్శి లు,వివిధ ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు హాజరు కావాలని కోరారు. జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి ,నారి ఐలయ్య ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల ,మేక అశోక రెడ్డి ,జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు ,అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్,జెల్లల పెంటయ్య, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు,రాచకొండ వెంకటేశ్వర్లు , జిట్ట సరోజ,లూర్థు మారయ్య ,వంటెపాక వెంకటేశ్వర్లు ,అరూరి శ్రీను, చెరుకు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



రాజకీయాలలో ప్రజలను మోసం చేస్తూ, మభ్యపెడుతూ, భారాలు మోపుతున్న, ప్రజల ఐక్యతను దెబ్బతీస్తున్న అవకాశవాదులను, బీజేపీని ఓడించి సీపీఐ(ఎం) వామపక్ష , లౌకిక, సామాజిక శక్తులను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక కోదండరామిరెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మండల కమిటీ మండల కార్యదర్శివర్గ సభ్యులు కోట రామచంద్రరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో అనేక వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయడంలో విఫలమయ్యారని విమర్శించారు. ప్రధానంగా ప్రజలు ఆర్థికంగా బలపడి ఆత్మగౌరవంతో జీవించడానికి భూ పంపిణీ , ఉద్యోగాల భర్తీ, అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయడం, అందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పిన వాటిని అమలు చేయకుండా కొత్త రాగం ఎత్తుకున్నాడని అన్నారు. కెసిఆర్ వాగ్దానాలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి , మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి, ప్రసాదం విష్ణు , మంచాల మదు, నెల్లికంటి జంగయ్య , కోట రమేష్ , బొడ్డు కిషన్, కలుకూరి బిక్షపతి, పత్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలి

జిల్లాలో హుజూర్ నగర్, కోదాడ స్థానాల్లో పోటీ చేస్తాం, సూర్యాపేట,తుంగతుర్తి నియోజకవర్గాల గురించి త్వరలో చర్చించి నిర్ణయిస్తాం

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి,బిఆర్ఎస్ పార్టీలను ఓడించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మతోన్మాదం విధానాలు అనుసరిస్తున్న బిజెపిని ఓడించాలన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న బబీఆర్ఎస్ పార్టీని ఘోరంగా ఓడించాలని ప్రజలకు,పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.జిల్లాలో పార్టీకి బలమున్న ఓటు బ్యాంకు కలిగి ఉన్న స్థానాలైన హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాలలో పోటీ చేస్తామన్నారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాలలో పోటీ గురించి త్వరలో చర్చించి చెబుతామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడత 17 స్థానాల్లో పోటీ చేయనున్నట్టు తెలిపారు. మరో రెండు రోజుల్లో మిగతా స్థానాలతో పాటు పోటీ చేసే అభ్యర్థులను రాష్ట్ర కమిటీ ప్రకటిస్తుందన్నారు. ప్రశ్నించే గొంతులకు ప్రజలు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చట్ట సభలలో కమ్యూనిస్టుల కు చోటు లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. కమ్యూనిస్టు అభ్యర్థులు చట్ట సభలలో ఉండటం మూలంగా కార్మికుల, రైతుల, ఉద్యోగ, ఉపాధ్యాయ,మహిళల, యువకుల, దళిత గిరిజన ,బడుగు బలహీనవర్గాల సమస్యలపై గళం ఎత్తటానికి అవకాశం ఉంటుందన్నారు. రానున్న ఎన్నికల్లో సిపిఐఎం అభ్యర్థులకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దిరావత్ రవి నాయక్, బుర్రి శ్రీరాములు, మట్టి పెల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నగరపు పాండు, చెరుకు ఏకలక్ష్మి, కోట గోపి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంటాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే చెప్పాలి

- తూనికలు కొలతల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చివ్వెంల

ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని కాంటాల్లో ఎలాంటి సమస్యలు వచ్చికనా వెంటనే తెలియపరచాలని తూనికలు కొలతల జిల్లా అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలోని కాంటాలను తనిఖీ చేసి స్టాంపింగ్ చేసి ధ్రువీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని కాటాలలో ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో జూలకంటి శ్యాంసుందర్ రెడ్డి, సిబ్బంది ఎల్క కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నా ప్రయాణం కోమటిరెడ్డి బ్రదర్స్‌తోనే

- నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం

నవతెలంగాణ-నార్కట్ పల్లి

తన ప్రాయణం కోమటిరెడ్డి బ్రదర్స్ తోటే అని నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం పేర్కొన్నారు. గురువారం మండలం కేంద్రంలోని శబరి గార్డెన్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హజరైన ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ ఎన్నికల్లో మనం అందరం కలిసి కోమటిరెడ్డి బ్రదర్స్ వైబ్రేషన్ యే విధంగా ఉంటాదో చూపించాలి అని అన్నారు. మాన నాయకులు ఒక్కటే చెప్పారు మోసం చేసిన వ్యక్తికే డిపాజిట్ రాకుండా చేయాలి అన్ని చెప్పారు. ప్రతీ బూత్ నుండి కాంగ్రెస్ పార్టీకే మైజారిటి రావలి నిరంతరం నేను కంటిరెప్పాలా ప్రతి ఒక్కరిని కాపాడుకుంట కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పూర్తి అయా 62 వేల ఎకరాలకు నీళ్లు అందియెచ్చు అన్నారు. ఈ 28 రోజులు కష్టపాడి 30 తారీఖు నాడు చేయి గుర్తుకు ఓటు వేయగలరని కోరారు. వంద సంవత్సరాల ఆర్టీసీ బస్ డిపోను కాపాడుకుంటామని అమ్మనబోలు ను మండలం చేస్తామని మోసం చేశారని కాంగ్రెస్ అధికారంలో రాగానే ఆ ప్రతిపాదన పూర్తి చేస్తామన్నారు. అనంతరం మండలంలోని చిన్నతుమ్మలగూడెం, ఏనుగుదోరి, ఔరవాణి, బెండలపాడ్ గ్రామలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి అనిల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఉష య్యా మాజీ జెడ్పిటిసిలు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి,, దూ ది మెట్ల సత్తయ్య, మాజీ ఎంపీపీ లు



పబ్బతి రెడ్డి వెంకట్ రెడ్డి, ముద్దం, అండ లు,. సర్పంచులు మాదాసు చంద్రశేఖర్, మల్లేష్, సామ నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ కొంపల్లి సైదులు, నాయకులు వివేకానంద రెడ్డి, జీడి పోతుల భారత్, శశిధర్ రెడ్డి, పైళ్ళ నరసింహ, గడ్డం పశుపతి, వడ్డే భూపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

పార్టీలో చేర్చుకోవడంలో కాంగ్రెస్.. ప్రచారంలో బీఆర్ఎస్ !



నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులను ఆయా పార్టీలకు చెందిన అధిష్టానం ప్రకటించింది. బీఆర్ఎస్ పార్టీ గత నెలలో అభ్యర్థిగా రమావత్ రవీంద్ర కుమార్‌ను ప్రకటించింది. గత నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్ అభ్యర్థిగా బాలునాయకును ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థిని ప్రకటించక ముందే బి ఆర్ఎస్ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ నియోజకవర్గంలోని 7 మండలాలలో మొదటి విడత ప్రచారాన్ని పూర్తి చేశారు. గత నెల 31వ తేదీన సీఎం కేసీఆర్ తో భారీ బహిరంగ సభను నిర్వహిం చి ప్రచారం చేపట్టారు .బహిరంగ సభకు భారీ ఎత్తున జనం తరలి రావడంతో బి ఆర్ఎస్ పార్టీలో ఉత్సవం పెరిగింది. ఎమ్మెల్యే పై అసమతిగా ఉన్న కొంతమంది నాయకులు కారును వదిలి చెయ్యి పట్టారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బాలునాయకుని ప్రకటించడంతో ద్వితీయ శ్రేణి నాయకులంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. బి ఆర్ఎస్ పార్టీ రెండో విడత ప్రచారంలో నిమగ్నం కాగా, కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీలకు చెందిన నాయకులను, కార్యకర్తలను పార్టీలో చేర్చుకునే పనిలో నిమగ్నమైంది .ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉన్న నాయకులంతా క్యూ కట్టి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ప్రచారం కన్నా పార్టీలో చేసుకునే పైనే కాంగ్రెస్ దృష్టి పెట్టింది. రోజులవారిగా నియోజకవర్గంలో క్షేత్రస్థాయి ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో ఆ పార్టీలో ఉత్సాహం మరింత పెరిగింది .గెలుపు తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తుంది. బి ఆర్ఎస్ పార్టీపై అసంతృప్తి ఉన్న నాయకుల సర్పంచుల, ఎంపీటీసీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆహ్వానిస్తూ, కండువాలు కప్పుతున్నారు .పార్టీలో చేర్చుకునే భాగంలోనే ప్రచారం కొనసాగిస్తున్నామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. బి ఆర్ఎస్ పార్టీ పై అలిగిన కొంతమంది నాయకులను పార్టీ అధిష్టానం, జిల్లా మంత్రి బుజ్జగించిన వినకపోవడంతో వారిని వదిలేసింది .దీంతో వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ కాంగ్రెస్ పీసీసీ మెంబర్ వడ్త్యా రమేష్ నాయక మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. రమేష్ దేవరకొండ కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ ,టికెట్ దక్కకపోవడంతో పార్టీ మారారు. చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ నుండి దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు. అయితే రమేష్ కు కాంగ్రెస్ టికెట్ కావాలని సినీ యాక్టర్ చిరంజీవి ప్రయత్నం చేసినప్పటికీ టికెట్ దక్కలేదు .దీంతో ఆయన బిఆర్ఎస్ పార్టీలో చేరారు .పట్టణంలో బి ఆర్ఎస్ 9వ వార్డు కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్ పార్టీ మారుతాడని పుకార్లు రావడంతో బుధవారం మంత్రి కేటీఆర్ దగ్గరికి తీసుకెళ్లి నచ్చ చెప్పారు. దీంతో ఆయన తాను పార్టీ మారడం లేదని ,నేడు సాయి శివ గార్డెన్ లో ఆత్మీయ సమ్మేళనం చేపట్టనున్నట్లు ప్రకటించారు.పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. గురువారం దేవరకొండ బిజెపి అభ్యర్థిగా కేతవత్ లాలునాయకును ప్రకటించింది. అయితే ఆయనను ప్రకటించక ముందే నియోజకవర్గంలో ప్రచారం మొదలుపెట్టారు. లాలూ నాయక్ 2014లో బి ఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఎన్నికలలో కాంగ్రెస్, సిపిఎం బలపరిచిన సిపిఐ అభ్యర్థి రమావత్ రవీంద్ర కుమార్ గెలుపొందారు. అనంతరం లాలు నాయక్ బిజెపి పార్టీలో చేరారు.

మద్యం అక్రమసరఫరా నివారణకు టోల్‌ఫ్రీ నెంబర్

ఎక్సైజ్ సూపర్డెంట్ బి.సంతోష్
నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా అక్రమ మద్యం సరఫరా, నిల్వల నివారణకు ప్రజల నుండి ఫిర్యాదులను తీసుకునేందుకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ బి. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రస్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్1800 425 2523 ఉందని, అదేవిధంగా నల్గొండ జిల్లా పరిది లో పిర్యాదులు, సమాచారం కోసం జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కార్యాలయం, నల్గొండ నందు 08682-224271 కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అదేవిధంగా వినియోగదారులు వైన్ షాపుల నుండి కొనుగోలు చేసిన మద్యం సరైనదా కాదా తెలుసుకొనుటకు వీరిట్ మొబైల్ యాప్ ద్వారా స్కాన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా మద్యం బాటిల్ మూత పై భాగంలో హెూలోగ్రాము మూత పై గల హెూలోగ్రామ్ ను స్కాన్ చేయగానే బాటిల్ బ్రాండ్ పరిమాణం, ఎమ్మార్పీ, బ్యాచ్ నెంబర్, తయారు తేదీ, బాటిల్ జారీ చేయబడిన డిపో, వైన్ షాప్ పేరు, డిస్ ప్లే అవుతుందని పేర్కొన్నారు. ఒకవేళ మద్యం నకిలీ, అక్రమ మైతే వివరాలేవీ కనిపించని స్పష్టం చేశారు. వీరిట్ మొబైల్ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ ద్వారా ఉచితంగా డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఏవైనా ఫిర్యాదులు, అక్రమ మద్యం వివరాల గురించి సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేసి ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా నిర్వహించుటకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికలు

నవతెలంగాణ-నార్కట్ పల్లి

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను నైపుణ్యాలు పెంచే దిశగా భారత ప్రభుత్వ క్రీడలు అండ్ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో కర్ణాటక రాష్ట్రంలో నవంబర్ 22నుండి28, 2023. వరకు కర్ణాటక యూనివర్సిటీ పీజీ సెంటర్ కోడిబాగ్ కార్వార్ కర్ణాటక స్టేట్ లో నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరానికి-2023 కు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల ఎంపికకు సంబంధించిన నల్లగొండలోని ఎంజీయూ పరిధిలోని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ల నుంచి వాలంటీర్ల ఎంపిక నవంబర్ 4 తేదీన 2023 నిర్వహించడం జరుగుతుందని ఎన్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పసుపు లా మద్దిలేటి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు యూనివర్సిటీ లో నీ ఎన్ ఎస్ ఎస్ కార్యాలయంలో ఉదయం పది గంటలకు జరిగే ఎంపికకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు విధిగా హాజరుకావాలని సూచించారు ఈ ఎంపికలో కమ్యూనికేషన్ స్కిల్స్ ఇంగ్లీష్ హిందీ నాయకత్వ లక్షణాలు కల్చరల్ అంశాలలో ప్రతిభ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు ఉత్తమ ప్రతిభ చూపిన ఐదుగురు బాలురు ఐదుగురు బాలికలు జాతీయ సమైక్యత శిబిరానికి పంపించడం జరుగుతుందన్నారు. వీటితో హాజరుకావాలని స్పెషల్ క్యాంప్ సర్టిఫికెట్, వాలంటీర్లు చదివే కళాశాల ప్రిన్సిపాల్ తో బోనోఫైడ్ సర్టిఫికెట్ తో పాటు ఎన్ ఎస్ ఎస్ పోగ్రామ్ అధికారి ధ్రువీకరణ పత్రం , తల్లిదండ్రుల అనుమతి పత్రం తోపాటు హాజరు కావలెను. అని పేర్కొన్నారు.

'మైనారిటీ మేలుకో నీహక్కులు తెలుసుకో' పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

యునైటెడ్ ముస్లిం మైనారిటీ హక్కుల సంస్థ ఆధ్వర్యంలో మైనారిటీ మేలుకో నీ హక్కులు తెలుసుకో పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ముస్లిం మైనార్టీల అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని ద్వితీయ శ్రేణి పౌరులుగా ద్వంద వైఖరి అభిలంబిస్తూ, ముస్లిం సమాజాన్ని అభివృద్ధి పరచక కమిటీల మీద కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తూ పబ్బం గడుపుకుంటున్నాయని విమర్శించారు. రాజకీయాలను దిశా నిర్దేశం చేసే సత్తా ముస్లిం మైనార్టీలకు ఉందన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ చాంద్ పాషా మాట్లాడారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ జావిద్ అలి, జనరల్ సెక్రెటరీ షేక్ సద్దాం, జిల్లా జాయింట్ సెక్రటరీ బషిరుద్దీన్, గయాజ్, సంస్థ పట్టణ కమిటీ సభ్యులు అబ్దుల్ మజీద్, యూనుస్, జలీల్, నయీం, అజ్మత్, నూర్ భాషా జిల్లా కమిటీ మెంబర్ ముస్తఫా పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమావేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్డులో గల విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఈనెల 3 తేదీన ఉదయం 10:30కు విద్యుత్ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని సమావేశం నిర్వహించనున్నట్లు ట్రాన్స్ కో ఏడిఈ మట్ట శ్రీకాంత్ తెలిపారు. ఈ సమావేశానికి వినియోగదారులు హాజరై విద్యుత్ సమస్యను అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా భీమనపల్లి సైదులు

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన భీమనపల్లి సైదులు ను గురువారం మండలంలోని పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో మాజీ ఎంపీపీ పోలగోని సత్యం , మండల సీనియర్ నాయకులు నన్నూరు విష్ణువర్ధన్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఈ సందర్భంగా ఆయన కిష్టాపురం ఎంపిటిసి భీమనపల్లి సైదులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం లో కాంగ్రెస్ జెండా లక్ష్యంగా కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోనులో ఇచ్చిన ఆరు గ్యారంటీలను మునుగోడు మండలంలోని ప్రతి గడప గడపకు తెలిసే విధంగా కార్యకర్తలతో వెళ్లి ప్రచారం చేస్తామని తెలిపారు. రాజగోపాల్ రెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేయాలని పిలుపునిచ్చారు . తమ నియామకానికి సహకరించిన మండల , జిల్లా నాయకులకు ప్రజాప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

బీజేపీ మూడో విడత జాబితా విడుదల

నలుగురు అభ్యర్థులను ఖరారు చేసిన అధిష్టానం

నవతెలంగాణ మిర్యాలగూడ

30న జరిగే అసెంబ్లీ ఎన్నికలు గాను పోటీ చేసే అభ్యర్థులను బీజేపీ మూడో విడత జాబితాను విడుదల చేసింది. ఇందులో నలుగురు పేర్లను ఖరారు చేసింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నాలుగు స్థానాల పేర్లు ప్రకటించగా ఇప్పటికి ఆరుగురు స్థానాలు ఖరారయ్యాయి. మిగిలిన ఆరు స్థానాల గాను నాలుగో విడతలో పేర్లను ఖరారు చేసున్నారు. నల్గొండ నుంచి మాదగాని శ్రీనివాస్ గౌడ్ హుజూర్నగర్ నుంచి చల్లా శ్రీలత రెడ్డి దేవరకొండ నుంచి లాలు నాయక్ ఆలేరు నుంచి పడాల శ్రీనివాస్ పేర్లను ప్రకటించారు. మొదటి విడుదల సూర్యాపేట నుంచి సంకినేని వెంకటేశ్వరరావు నాగార్జునసాగర్ నుండి కంకణాల నివేదితరెడ్డి లను ఖరారు చేసారు. మిర్యాలగూడ, నకిరేకల్, తుంగతుర్తి, కోదాడ, హుజూర్నగర్, మునుగోడు నియోజకవర్గాల నుంచి అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉన్నది. కాగా జనసేనతో పొత్తులో భాగంగా కోదాడలో జనసేనకు కేటాయించే అవకాశం ఉంది. మునుగోడు నియోజకవర్గంలో ఇటీవల కాంగ్రెస్ నుంచి బీజేపీలు చేరిన చలమల కృష్ణారెడ్డికి బిజెపి టికెట్ ఇచ్చే అవకాశం ఉంది. ఇందులో భాగంగా మిర్యాలగూడ నుంచి కమ్మ సామాజిక వర్గం లేదా గిరిజన సామాజిక వర్గం చెందిన నాయకుడికి టికెట్ దక్కే అవకాశం ఉంది.

కోమటిరెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం చేపట్టాలి

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్



కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బూత్ స్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ పట్టణంలోని 5వ వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశం శ్రీనివాస కాలనీలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రేఖల భద్రాద్రి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో నాయకులకు, కార్యకర్తలకు ఎలాంటి గౌరవం లేదన్నారు. ఎమ్మెల్యే వైఖరి నచ్చకనే తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. 5వ వార్డు ఇన్చార్జి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నల్గొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ ఆవుట రవీందర్, సంజయ్, భగత్, వంశీ ,పున్న వెంకన్న, జానయ్య, ఆనంద్, పున్న పవన్, వెంకన్న, నరేష్, రాము, సందీప్, యాదగిరి పాల్గొన్నారు.

క్రీడల్లో సేయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నవంబర్ 1వ తేదీన జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 17 బాలబాలికల నెట్ బాల్ స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ నల్లగొండలోని ఎన్జీ కాలేజీ ఆవరణ లో నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా నాగార్జునసాగర్‌లోని హిల్ కాలనీలో గల సెయింట్ జోసెఫ్ హై స్కూల్ విద్యార్థులు 7 మంది బాలురు, 8 మంది బాలికలు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు.మీరు ఈనెల ఖమ్మం లో జరిగే రాష్ట్రస్థాయి నెట్బాల్ పోటీలకు వెళ్ళనున్నారు. వీరిని హెచ్ఎం సిస్టర్ అన్నమ్మ ,సుపీరియర్ సిస్టర్ బాల ట్రీసా,సిస్టర్ క్లారా,హనుమకుమార్ మరియు పిఈటి కిరణ్ కుమార్ వీరిని అభినందించారు.

డీసీఎంఎస్ చైర్మన్‌గా దుర్గంపూడి

నవతెలంగాణ-దామరచర్ల

నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గా దామరచర్ల మండలానికి చెందిన దుర్గంపూడి నారాయణరెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు డీసీఎంఎస్ జిల్లా మేనేజర్ మురళి నుండి ఆయన గురువారం బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నితమకానికి సహకరించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ,ఎమ్మెల్యే భాస్కర్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు. బ్యాక్ అభివృద్ధి కి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు కె.వీరకోటి రెడ్డి తోపాటు పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు.బ్యాక్ అధికారులు ,సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు.



అందరం కలిసి కుంభంను గెలిపించుకుంటాం

● డీసీసీ సమీక్షాసమావేశంలో నాయకుల వెల్లడి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని అందరం కలిసి గెలిపించుకుంటామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. కుంభం గెలుపుకోసం డీసీసీ అధ్యక్షులు అండెమ్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆ పార్టీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థించిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపునకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను ప్రజలలోకి తీసుకెళ్లి అనిల్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని, ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జహంగీర్, టీపీసీసీ డెలిగేట్ తంగేళ్లపల్లి రవికుమార్, టీపీసీసీ సెక్రెటరీ కసుబా శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మెన్మందడి లక్ష్మీ నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వార్డు కౌన్సిలర్లు పగడీల రేణుక ప్రదీప్, ఈరపాక నరసింహ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోద రాహుల్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్ట గిరీష్ కుమార్ గౌడ్ లు పాల్గొన్నారు.

రాజ్యాంగ హక్కులు,రిజర్వేషన్ల పరిరక్షణ కోసంఐక్యంగా ఉద్యమించాలి



నవతెలంగాణ-సూర్యాపేట

భారత రాజ్యాంగంలో దళిత గిరిజన బలహీన వర్గాలకు కల్పించిన హక్కులు రిజర్వేషన్ల పరిరక్షణ కోసం ఐక్యంగా ఉద్యమించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్ల మల్ల హస్సన్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపీ, డిహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి రెమిడాల రాజు లు పిలుపునిచ్చారు.కేవీపీఎస్, వ్యకాస, డీహెచ్పీఎస్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో డిసెంబర్ 4వ తేదీన ఢిల్లీ లో జరిగే కార్యక్రమం సందర్భంగా రాష్ట్రపతికి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీరెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, గిరిజనులు, మైనార్టీల పైన తీవ్రంగా దాడులు జరుగుతున్నాయన్నారు. వారిపై జరుగుతున్న దాడులు అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు.రాజ్యాంగాన్ని మార్చివేసి మనువాదాన్ని ప్రవేశపెట్టాలని కుట్రలు చేస్తుందన్నారు. ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సవరణలు చేస్తూ నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తుందన్నారు. రాజ్యాంగంలో దళితులకు కల్పించబడిన హక్కులు ఆచరణలో అమలు కావడం లేదన్నారు. దళితులను ఓటు బ్యాంకుగా చూస్తూ అధికారంలోకి వస్తున్న ప్రభుత్వాలు వారిపై జరుగుతున్న వివక్ష అరికట్టడం లేదన్నారు. జిల్లావ్యాప్తంగా కోటి సంతకాలు సేకరించనున్నట్లు తెలిపారు.సంతకాల సేకరణ చలో ఢిల్లీకి అన్ని దళిత సంఘాలు సామాజిక సంఘాలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దైద వెంకన్న, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఇరుగు రమణ, డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు సైదులు, మాజీ కౌన్సిలర్ వేల్పుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం అంటేనే ప్రజలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రజాస్వామ్యమే ప్రజలని, ప్రజలే ప్రజాస్వామ్యమని ప్రజా కళాకారుడు బాదె. నరసయ్య నేరేడుచర్ల పట్టణం లో కళాజాత నిర్వహిస్తూ తన ఆటపాట తో ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు గురుకుల పాఠశాలగా మార్చాలని, ప్రతి పల్లెలో హాస్పటల్ కట్టించాలని, ఎమ్మెల్యే ఎంపీలు వేతనాలు లేకుండా ప్రజాసేవ చేయాలని,ఓటుకు నోటు ఇస్తే పదవి నుండి తొలగించాలన్నారు. ఓట్ల ముందు పార్టీలు మారితే ఐదు సంవత్సరాలు పోటీ చేయకుండా అనర్హులుగా ప్రకటించాలని అక్రమంగా సంపాదించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మల్లయ్య ,లక్ష్మి, స్వప్న, మరియమ్మ ,కోటమ్మ, సత్తమ్మ ,లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పడాల శ్రీనివాస్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ నియోజకవర్గం లోని తుర్కపల్లి మండలానికి చెందిన పడాల. శ్రీనివాస్ బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం గురువారం ఎట్టకేలకు ఖరారు చేసింది.అధిష్టానం శ్రీనివాస్ టికెట్ కేటాయించడంతో అభిమానులు, బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహించారు.

డాక్టర్ రామ్మూర్తి దారెటో...



నవతెలంగాణ-సూర్యాపేట

కొన్ని రోజులుగా బీఆర్ఎస్పార్టీలో అసంతృప్తిగా ఉన్న డాక్టర్ ఊర రామ్మూర్తి పార్టీ మారతున్నారనే ప్రచారం బహిరంగంగా వినిపిస్తోంది. ఈ క్రమంలో ఆయన దారి ఎటూ అనే దానిపై జిల్లా కేంద్రంలో రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి.ఊర రామ్మూర్తి యాదవ్ గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలో వైద్య వృత్తి తో జిల్లా వ్యాప్తంగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ మంచి "హస్తావాసి" గా పెరుగాంచారు. వైద్య వృత్తి ని కొనసాగిస్తూనే రాజకీయాలపై ఆసక్తి చూపేవారు. ఇదిగాక ఆనాడు సిపిఐఎం శాసన సభ్యులు నోముల నర్సింహయ్య చెల్లెలు గాయత్రి ని వివాహం చేసుకోవడంతో రాజకీయాల పట్ల ఆయనకు మరింత ఆసక్తి పెరిగింది. ఆనాడు తెలుగుదేశం పార్టీ నుండి ఆయన భార్య గాయత్రీ కౌన్సిలర్ గా పోటీ చేసి గెలుపొందారు.దీంతో ఆయన రాజకీయాలకు మరింత దగ్గరకు అయ్యారు. ఒకవైపు వైద్య వృత్తి ని చూసుకుంటూనే వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసే వారు.కాగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆయన టిడిపి లో కొనసాగలేక పోయారు. ఈ క్రమంలో మంత్రి జగదీష్ రెడ్డి ఆహ్వానం మేరకు గత 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన బి.ఆర్.యస్ లో చేరారు.ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలతో మంచి సంబంధాలు ఉన్న డాక్టర్ మంత్రి గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలకు అర్థం అయ్యే బాష లో మాట్లాడి ఆకట్టుకునేవారు.ఆ ఎన్నికల్లో మంత్రి జగదీష్ రెడ్డి గెలవడం ఆ తర్వాత కొన్ని రోజులకె మున్సిపల్ ఎన్నికలు రావడం తెల్సిందే.కాగా చైర్మన్ స్తానం మహిళా జనరల్ కావడంతో రామ్మూర్తి తన భార్య గాయత్రీ ని వార్డు కౌన్సిలర్ గా బరిలో దించారు.కాగా ఆరోజు కొందరు సహకరించక పోవడంతో ఆమె ఓటమి చెందారు.ఓటమితో ఆశించిన చైర్మన్ పదవి దక్కక పోవడంతో ఆయన కొన్ని రోజులు కలత చెందారు.అనంతరం ఆయన తిరిగి పార్టీ లో యాక్టివ్ గా మారారు.అనంతరం వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో మంత్రి తో కలిసి పనిచేశారు.ఇదిగాక శ్రీకృష్ణ ట్రస్ట్ చైర్మన్ గా యాదవ సామాజిక వర్గానికి చెందిన కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా స్థాయిలో నిర్వహించి పట్టు సాధించారు. అదేవిధంగా బిసి సంఘానికి మద్దతు తెలుపుతూ పలు కార్యక్రమాలలో పాల్గొనే వారు. ఐఎంఏ అధ్యక్షులు గా వైద్యుల సమస్యల సాధన లో ముందు ఉండేవారు. ఈ నేపథ్యంలో ఆయన బి.ఆర్.యస్ లో నామినేటెడ్ పదవిని ఆశించినట్లు ప్రచారం సాగింది.మంత్రి కి ఆయన కు మధ్య పదవిపై ఎలాం చర్చలు జరిగాయో కానీ డాక్టర్ మాత్రం కొన్ని రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ "న్యూట్రల్" గా ఉంటు వస్తున్నారు.కాగా ఇటీవలే ఆయన పార్టీ ని వీడుతున్నారనే ప్రచారం నడుస్తోంది.దీంతో అధికార పార్టీలో కొందరు డాక్టర్ ని బుజ్జగించారు.ఇలా కాలక్రమంలో అసెంబ్లీ ఎన్నికలు షురూ కావడంతో వివిధ పార్టీల నుండి పోటీ చేసే అందరి దృష్టి రామ్మూర్తి డాక్టర్ పై పడ్డది.ఈ క్రమంలో మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి డాక్టర్ నివాసానికి చేరుకొని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలుస్తుంది.పటేల్ రమేష్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ దక్కితే ఆయన కు మద్దతుగా డాక్టర్ పని చేస్తారనే ప్రచారం కూడా వెలువడింది. ప్రస్తుతం తాజాగా తన సామాజిక వర్గానికి చెందిన వట్టే జానయ్య యాదవ్ బీఎస్పీ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయం తెల్సిందే. జానయ్య కూడా పార్టీలో చేరమని సన్నిహితుల ద్వారా రామ్మూర్తి పై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.తాము గెలిస్తే ఉన్నత పదవి ఇస్తామని పలువురు అభ్యర్థులు ఆఫర్లు ఇస్తున్నట్లు తెలిసింది. ఈ విధంగా రకరకాల ఊహాగానాల నేపథ్యంలో డాక్టర్ రామ్మూర్తి రాజకీయంగా అధికార పార్టీలోనే కొనసాగుతారా..? లేక తనకు ప్రాధాన్యత కల్పించే పార్టీలో చేరుతారా వేచి చూడాలి.

ఆటో హుస్సేన్ టూ.... డాక్టర్ హుస్సేన్

డాక్టరేట్ పొందిన అనంతారం వాసి

నవతెలంగాణ-పెన్ పహాడ్



నిరుపేద కుటుంబంలో పుట్టి ఇంటర్ ఫేయిల్ అయ్యి ఆటో డ్రైవర్ గా జీవితం కొనసాగించిన ఆయన ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టా పొందే స్థాయికి ఎదిగారు. మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 83వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా పొందారు. తెలుగులో ముస్లిం సాహిత్యం, ముస్లింవాద సాహిత్యం సమగ్ర అధ్యయనం అనే అంశంపై ప్రొ. ఎన్ఆర్ వెంకటేశం పర్యవేక్షణలో సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ లభించినట్లు, ఈ పట్టాను షేక్ హుస్సేన్ రాష్ట్ర గవర్నర్ ఓయూ విశ్వవిద్యాలయ చాన్సలర్ తమిళిసై సౌందర్య రాజన్ అధ్యక్షత ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ దండెబోయిన రవీందర్, అమెరికాకు చెందిన అడోబ్ కంపెనీ సిఈఓ పద్మశ్రీ డా. శంతను నారాయణన్ల చేతుల మీదుగా అందుకున్నారు. మండలంలో తొలిసారిగా తెలుగులో డాక్టరేట్ సాధించిన వ్యక్తిగా షేక్ హుస్సేన్ నిలిచారు. ఇదే మండలం నుంచి డాక్టరేట్ అందుకున్న తొలి ముస్లింగా కూడా నిలిచారు. చిన్న సన్నకారు రైతుకుటుంబంలో జన్మించిన హుస్సేన్ తల్లిదండ్రులు షేక్ జాన్ సాబ్(లేట్) అసన్ భీల ప్రోత్సాహంతో వ్యవసాయం నుంచి విద్యకు మళ్లారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబానికి చెందిన షేక్ హుస్సేన్ విద్య పట్ల తనకు ఉన్న ఆసక్తితో ఎంఎ, ఎల్ఎల్బి చేసి హైకోర్టు న్యాయవాదిగా ఎదిగారు. అదే క్రమంలో సాహిత్యంపై మక్కువతో తెలుగులో పరిశోధనకు ఉపక్రమించి, పట్టుదలతో చక్కనైన సిద్ధాంతగ్రంథాన్ని రూపొందించి ఉస్మానియా విశ్వ విద్యాలయానికి సమర్పించారు. విద్యార్థి జెఎసి నాయకునిగా తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ఎంతోమంది యువకులకు తగిన సలహాలు, సూచనలు ఇస్తూ వారి విద్యాప్రగతికి తోడ్పడుతున్నారు. డాక్టరేట్ సాధించిన షేక్ హుస్సేన్ ను అభినందిస్తూ హుస్సేన్ కృషి ఎందరికో స్ఫూర్తినిస్తుందని గ్రామస్థులు, పెద్దలు,యువకులు, విద్యావంతులు అభినందించారు.

డాక్టరేట్ పురస్కారాన్ని స్వీకరించిన కాసరబాధ వాసి

నవతెలంగాణ-సూర్యపేటరూరల్

హైదరాబాద్ లోని ఓ.యూ ప్రాంగణం లో గల ఠాగూర్ ఆడిటోరియంలో అట్టహాసంగా జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం 83వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ ఛాన్సర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీమతి డాక్టర్ఎతమిలిసై సౌందర రాజన్, ప్రముఖ బహుళ జాతి సంస్థ అడోబ్ కంపెనీ సీఈవో శంతను నారాయణ్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగంలో సూర్యాపేట, భువనగిరి మునిసిపాలిటిలలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పై పరిశోధన పూర్తి చేసిన సూర్యాపేట మండల పరిధిలోని కాసరాబాద గ్రామానికి చెందిన కొల్లు శ్రీనివాస్ డాక్టరేట్ పట్టా స్వీకరించడం జరిగింది. కొల్లు శ్రీనివాస్ ప్రస్తుతం నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా సేవలు అందిస్తున్నారు. ఈ సందర్భంగా తన పరిశోధనకు సహకరించిన పర్యవేక్షకుడు ప్రొఫెసర్ బి అమరేందర్ రెడ్డి గారికి, అలాగే కుటుంబ సభ్యులు, స్నేహితులు , సహచర అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా శ్రీను

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గా నేరేడుచర్ల పట్టణానికి చెందిన చిలక రాజు శ్రీను ఎన్నుకున్నట్లు గురువారం నేరేడుచర్ల లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 29, 30 తేదీల్లో హైదరాబాదులో జరిగిన ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ధర్మేంద్ర ఆధ్వర్యంలో తనను ఎన్నుకున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఏఐవైఎఫ్ సంఘం బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా యువత ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన విద్యా, వైద్యం, ఉపాధి సమస్యలపై రానున్న కాలంలో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

షాట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

నాలుగు లక్షల ఆస్తి నష్టం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గుండ్లపల్లిలో గురువారం కంబాల చిన్న ఐలయ్య కు చెందిన పెంకుటిల్లు షార్ట్ సర్క్యూట్తో పూర్తిగా దగ్ధమైంది.ఇంట్లోని వ్యక్తులు సొంత పనులకు వెళ్లగా ఫ్రీజ్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో ఉన్న రెండు లక్షల నగదు తో పాటు సమానులు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికులు ఫైర్ స్టేషన్ కు సమాచారం ఇవ్వడం తో ఫైరింజన్ తో సిబ్బంది వచ్చి మంటలు అర్పారు.ఒక ఇంట్లోనే చిన్న ఐలయ్య తోపాటు వారి కుమారులు కంబాల శ్రీశైలం ,కంబాల సత్యం కుటుంబాలు కూడా నివాసం ఉంటున్నాయి. మొత్తం ఇల్లు దగ్ధం కావడంతో ఒకేసారి మూడు కుటుంబాలు రోడ్డు మీద పడ్డట్లయింది. గొర్ల ను కాస్తు జీవనం సాగించే చిన్న ఐలయ్య గొర్ల అమ్మగా వచ్చిన 2 లక్షలను ఇంట్లోనే పెట్టడంతో అవి కూడా కాలి బూడిదయ్యాయి. బాధితుని కుటుంబాన్ని ఆదుకోవాలని మున్సిపల్ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.మొత్తం ఇల్లు దగ్ధం కావడంతో మూడు కుటుంబాలు రోడ్డు మీద ఉండే పరిస్థితి వచ్చిందని ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలనికోరారు.

ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



- ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల ఏర్పాటు
- 30న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 వరకు పోలింగ్
- డిసెంబర్ 3న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం
- కలెక్టర్ కర్ణన్
- లా అండ్ ఆర్డర్ విధిగా అమలు చేస్తాం: ఎస్పీ అపూర్వరావు

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లాలో ఆరు శాసన సభ నియోజక వర్గాలకు జరుగనున్న సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ అపూర్వ రావు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఆరు నియోజకవర్గాల కేంద్రాలైన దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించి దేవరకొండ ఆర్డిఓ కార్యాలయం లో,నాగార్జున సాగర్ నియోజవర్గం పరిధి లో నిడమ నూర్ తహశీల్దార్ కార్యాలయం లో , నల్లగొండ నియోజక వర్గం పరిధి లో నల్గొండ ఆర్డిఓ కార్యాలయంలో, మునుగోడు నియోజకవర్గం పరిధిలో చండర్ తహశీల్దార్ కార్యాలయం లో, నకిరేకల్ లో నకిరేకల్ తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయా నియోజకవర్గ కేంద్రాలలోని రిటర్నింగ్ ఆఫీసులలో ఆర్ఓలు , ఏఆర్ఓలు స్వీకరిస్తారని, తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లను నవంబర్ 3 నుండి నవంబర్ 10 వరకు దాఖలు చేయవచ్చని అన్నారు.

ఎన్నికలలో ఓటు వేయడానికి ఎపిక్ కార్డు లేదా ఆధార్‌కార్డు, ఉపాధి జాబ్‌కార్డు, పోస్టాఫీస్ లేదా బ్యాంక్ జారీ చేసిన ఫొటోతో ఉన్న పాస్‌బుక్, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ఆర్‌జీఐ జారీ చేసిన స్మార్ట్‌కార్డు, ఇండియన్ పాస్‌పోర్టు, ఫొటోతో కూడిన పింఛన్ మంజూరు డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ కార్డు, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికార గుర్తింపు పత్రం, దివ్యాంగుల ఐడెంటిటీ కార్డు, ఏదైనా ఒక గుర్తింపు కార్డులను తీసుకొని పోలింగ్ కేంద్రంలో చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ అపూర్వరావు మాట్లాడుతూ, జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలలో ఆర్వో ఆఫీసుల వద్ద అవసరమైన పోలీస్ బందోబస్తు చర్యలను ఇప్పటికే పూర్తి చేసినట్లు ఆమె వివరించారు. నియోజకవర్గ ఆర్ వో ఆఫీస్ లో వద్ద 100 మీటర్ల దూరంలో ఇప్పటికే భారీ గేట్స్ ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి డీఎస్పి సాయి అధికారి ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖ తరపున ఫ్లైయింగ్ స్క్వాడ్ లు, చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్ బందోబస్తుకు సెంట్రల్ ఫోర్స్ తో కలిసి పోలీసులు విధులు నిర్వహిస్తారని తెలిపారు. అదే విధంగా జిల్లాలో డబ్బు, మద్యం, విలువైన వస్తువుల రవాణాను ఎప్పటికప్పుడు చెక్ పోస్ట్ ల వద్ద తనిఖీలు చేసి నిరోధిస్తామన్నారు.ఇప్పటి వరకు జిల్లాలో తనిఖీ బృందాల ద్వారా నగదు,మద్యం,డ్రగ్స్,వస్తువులు,ఆభరణాలు 41 కోట్ల 22 లక్షల 31 వేల 431 రూ.ల విలువ గలని సీజ్ చేసినట్లు తెలిపారు . లా అండ్ ఆర్డర్ కచ్చితంగా అమలు చేసి ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ శ్రీనివాస్, పరిశ్రమల శాఖ మేనేజర్ కోటేశ్వరరావు, ఎంసీఎంసీ నోడల్ ఆఫీసర్ హరి సింగ్, కలెక్టరేట్ ఏవో మోతిలాల్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నామినేషన్లు స్వీకరణ

నవతెలంగాణ-చండూరు

ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల గాను నేటి నుండి నామినేషన్ల స్వీకరణ షురూ అయింది. ఆర్ఓ కార్యాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మునుగోడు ఎన్నికల అధికారి, ఆర్డీవో దామోదర్ రావు గురువారం తెలిపారు. శుక్రవారం అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్ స్వీకరించనున్నారు. ఈనెల 5 న ఆదివారం కావడంతో సెలవు ప్రకటించారు. ఆరోజు నామినేషన్ స్వీకరించబడవు. తిరిగి మరుసటి రోజు స్వీకరించబడతాయి. అభ్యర్థితో పాటు ఐదుగురు మాత్రమే లోపటికి వెళ్లాల్సి ఉంటుంది. అభ్యర్థులు నియానిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్

వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు భారీగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని జెడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని నోముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు గద్దెల కళ్యాని, మాచర్ల సుకన్య, మాచర్ల సైదమ్మ, మాచర్ల రాములమ్మ, ఎర్ర సునీత, మాచర్ల ప్రభావతి, సుక్క సుమలత, గ్యారా లక్ష్మీ,గ్యారా నాగమ్మ, గ్యారా ముత్తమ్మ, మాచర్ల రాములమ్మ, కొమెరా ప్రియ, నాగిల్ల రూజీనమ్మ, మాచర్ల సంధ్య తోపాటు సుమారు 50కుటుంబాలు బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుండగుని జంగయ్య గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖాసింఖాన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఆలకుంట్ల సైదులు, మాజీ సర్పంచ్ భీమనబోయిన వెంకన్న, నాయకులు ఎల్లమకంటి జానయ్య, ప్రేమ్ సాగర్, భూపతి శ్రీనివాస్, రాచకొండ గోపి పాల్గొన్నారు

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని ఇందుర్తి, మేటిచందాపూరం గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు దొడ్డి రఘు, దొడ్డి యాదగిరి, గిరి విష్ణు, చేపూరి జాను, నామ సైదులు, ఊరి పక్క నరసింహ గురువారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఊరు పక్క సరిత నగేష్, మాజీ సర్పంచ్ చెరుకు లింగం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు అశోక్ గౌడ్,వార్డ్ మెంబర్ అశ్విని గణేష్, లపంగి బిక్షం,ఏరుకొండ అబ్బయ్య,నరసింహ, గిరి లింగం, దొడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీబాధితునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని హిల్ కాలనీ ఐదవ వార్డుకు చెందిన వల్లూరి శ్రీను గత కొంతకాలంగా కిడ్నీలో ఇన్ఫెక్షన్ అయి బాడీ మొత్తం స్ప్రెడ్ అయి బాధపడుతున్న అతని బీఆరెస్ రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి గుర్తించి స్థానిక కాంట్రాక్టర్ డి.వి.ఎన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ఆయన బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో గురువారం బాధితుడైన శ్రీను ఇంటికి వెళ్లి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరితో పాటు నందికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మంద రఘువీర్ టిఆర్ఎస్ నుండి కొండ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి భూష రాజుల కృష్ణయ్య మరియు స్థానికులు పాల్గొన్నారు.

కష్టకాలంలో పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపు ఇవ్వాలి

నవతెలంగాణ-నాంపల్లి

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి బిజెపిలో చేరిన సమయంలో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్ము బిక్షం అన్నారు. గురువారం నాంపల్లి గ్రామ శివారులో కాంగ్రెస్ నాయకుని వ్యవసాయ క్షేత్రంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని విలేకరులతో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో దామెర గ్రామ సర్పంచ్ దామెర యాదగిరి, పానుగంటి వెంకటయ్య గౌడ్, ఎస్కే చాంద్ పాషా, గాదపాక వేలాద్రి, మల్లెపల్లి వెంకటరెడ్డి, నాంపల్లి సంజీవ, మెగా వత్తులాలు, కొండ్రెడ్డి వెంకటయ్య, డోలు దెబ్బ అక్క కన్వీనర్ పన్నాల మల్లయ్య, ఎస్.కె టిప్పు సుల్తాన్, కామిశెట్టి యాదయ్య, గాదేపాక యాదయ్య, ఖాదర్, విజయ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలు దేశానికే ఆదర్శం

నవతెలంగాణ-నాంపల్లి

బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని నాంపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుమ్మడపు నరసింహారావు అన్నారు. గురువారం మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో మొదటి వార్డులో ఇంటింటి ప్రచారాన్ని ప్రారంబించి మాట్లాడారు. రాజగోపాల్ రెడ్డి ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా ఉండి మునుగోడుకు చేసిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలుకులపల్లి చెన్నయ్య, గ్రామ శ్యాఖ అద్యక్షులు రామేశ్వర్ రావు, వార్డుమెంబర్లు పొనుగోటి గోపాల్ రావు, రేవల్లి శివయ్య, సలువాది సైదయ్య అన్నెపాక చిరంజీవి, సాగర్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ సైనికుల్లా పని చేయాలి

బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్

నవతెలంగాణ-సూర్యాపేట



దొరల పాలనకు చరమగీతం పాడాలంటే ప్రతి ఒక్కరు సైనికులుగా పనిచేసి బీఎస్పీ పార్టీని గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల బీఎస్పీ పార్టీ బూత్ స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ కోసం ప్రాణ త్యాగం చేసిన శ్రీకాంత్ చారి తల్లికి ఎలాంటి పదవి రాలేదు కానీ,మంత్రి జగదీశ్ రెడ్డి బంధువైన ఎంసీ కోటిరెడ్డి కి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని ఆరోపించారు.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పేరుతో 100 కోట్ల రూపాయలు అవినీతికి గురయ్యాయని విమర్శించారు. మంత్రి కి చిత్తశుద్ధి ఉంటే అవినీతి పై నిరూపించుకోవడానికి వాణిజ్య మార్కెట్ సెంటర్ కు రావాలని సవాల్ విసిరారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి లు తన తో పోటీ అని అనుకునే స్థితికి వచ్చామని అన్నారు.మరో వారం రోజుల్లో తాను గెలుస్తాననే ప్రచారం మొదలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సూర్యాపేట నియోజకవర్గ%శీ% లో వేరే పార్టీ గెలవబోదని అని పేర్కొన్నారు.డిసెంబర్ 3 తరువాత బీఎస్పీ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త సగర్వంగా తలెత్తుకునే రోజు వస్తుందని తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ బుక్య కాంత, 6 వ వార్డు కౌన్సిలర్ ధరావత్ నీలాబాయి లింగ నాయక్,పాతర్లపాడు సర్పంచ్ కేశబోయిన మల్లయ్య యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ నాయక్, మాజీ కౌన్సిలర్ కుంభం రజిత నాగరాజు, బీఎస్పీ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు చాంద్ పాషా, మీర్ అక్బర్, రామన్నగూడెం మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, మాజీ ఎంపిటిసి సూర సంధ్య వెంకన్న, మాజీ ఎంపిటిసి ముక్కాల పద్మ సుమన్, వల్లాల సైదులు, ఉపసర్పంచి కుంభం సుజాత వెంకన్న, నగిరి అన్వేష్,పార్టీ నాయకులు,కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం'

నవతెలంగాణ- కోదాడరూరల్

బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నల్లబండగూడెం, మంగళ్ తండా ,చిమిరియాల, ద్వారకుంట, అల్వాల్ పురం గ్రామాలలో జోరుగా ప్రచారం నిర్వహించి మాట్లాడారు. మంగళ్ తండా గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధికి ఐదు లక్షల రూపాయలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఇంతవరకు గ్రామంలో బొడ్రాయి లేదు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సరైన నాయకులకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. మంగళ తండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులుగా బాబి కొనసాగుతాడు అని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ ను ఘనంగా సన్మానించారు.ముందుగా మండల పరిధిలోని నల్లబండగూడెం గ్రామంలోని లింగమంతుల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ కన్మంతరెడ్డి శశిధర్ రెడ్డి, ఎంపీపీ చింత కవిత రాధారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాసాని శ్రీనివాసరావు, కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, సర్పంచులు సుశీల బెంజిమెన్, ఎంపీటీసీ లు యరమాల క్రాంతి కుమార్, శంకర్ శెట్టి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు గడిపూడి శ్రీకాంత్, విష్ణువర్ధన్ రావు, గోపి పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

'ప్రజాసేవ కోసమే ప్రత్యక్ష రాజకీయాల్లోకి'

నవతెలంగాణ-నాంపల్లి



30 సంవత్సరాలకు పైగా న్యాయవాదిగా పనిచేస్తూ, పది సంవత్సరాల పాటు తెలంగాణ ప్రభుత్వ తోడ్పాటుతో పీపీగా పనిచేసి, ప్రస్తుతం ప్రజలకు అత్యంత చేరువలో ఉండి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్లు నాంపల్లి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది నక్క రవీందర్ చెప్పారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలోని ఆయన నివాసగృహానికి వచ్చిన సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ప్రత్యక్ష రాజకీయాలలో తమ కుటుంబానికి వంద సంవత్సరాల చరిత్ర ఉందని, ప్రజల సేవ చేయాలంటే రాజకీయ వేదిక అవసరమని, అందుకే ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగెడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. తనకు ఏ పార్టీ నుండి అవకాశం వచ్చిన తన ఆలోచనలకు అనుగుణంగా పార్టీ ఆశయాలు ఉంటే అందులో ప్రత్యక్షంగా చేరి సాధారణ ఎన్నికల్లో సైతం పోటీ చేస్తానని నక్క రవీందర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాగిపని శ్రవణ్ కుమార్, సింగిల్ విండో మాజీ చైర్మన్ నక్క చంద్రశేఖర్, వార్డ్ మెంబర్ కర్నాటి మహాత్మా, కామిశెట్టి పాండు, పూల చక్రధర్, పూల చిన్న వెంకటయ్య ముదిరాజ్, పల్ల పర్వత్ రెడ్డి, పోలోజు నరసింహాచారి, గౌరు కిరణ్, నాంపల్లి బిక్షం, గొల్లూరి యాదయ్య, కోరే శివ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు చేరుకున్న ఎన్నికల వ్యయ పరిశీలకులు

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల పరిశీలకులు ఐఆర్ఎస్ అధికారులు డిఎం. నిమ్జే, యంఆర్.సతీష్ గురు మూర్తి గురువారం నల్గొండ జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. డిఎం. నిమ్జే నాగార్జున సాగర్,మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గాల కు, యంఆర్.సతీష్ గురు మూర్తి దేవరకొండ(ఎస్టి) నియోజక వర్గం,మును గోడ్ అసెంబ్లీ నియోజక వర్గాల లో ఎన్నికల వ్యయ పర్యవేక్షణ చేయనున్నారు. డిఎం. నిమ్జే ఫోన్ నెంబర్ 8977054651, యంఆర్.సతీష్ గురు మూర్తి 8143880650 నంబర్ లలో అందు బాటులో ఉంటారని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ అర్వి.కర్ణన్ తెలిపారు.

ఎంజీయూ బాస్కెట్‌బాల్ జట్టుల ఎంపిక

నవతెలంగాణ-నార్కట్ పల్లి

ఐయూటి ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌లో పాల్గొనే మహాత్మా గాంధీ యూనివర్సిటీ పురుషులు, మహిళల జట్లను స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి డాక్టర్ జి ఉపేందర్ రెడ్డి గురువారం ప్రకటించారు ఎంపికైన విద్యార్థులను అభినందించారు యూనివర్సిటీకి జట్టుకు ఎంపికైన విద్యార్థులు త్వరలో ఇతర రాష్ట్రాలలో జరగబోయే అంతర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో పాల్గొంటారని తెలిపారు.

బీసీలకు పెరుగుతున్న ఆదరణ

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలో బీసీల ఓట్లను ఆకట్టుకోవడానికి పెద్ద ఎత్తున ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా బీసీ నాయకత్వానికి ఆదరిస్తూ దగ్గరికి తీసుకుంటున్నారు. నియోజకవర్గంలో ముదిరాజు,గౌడ, పద్మశాలి, యాదవ, మున్నూరు కాపు ఓటర్లు అత్యధికంగా ఉన్నాఉన్నారు. బీసీలలోని ఈ నాలుగు కులాలను మచ్చిక చేసుకోవడానికి వ్యూహాలు పన్నుతున్నారు. వ్యాపార వాణిజ్య వర్గాలను బీసీ కులాలను బిఆర్ఎస్ వైపు తిప్పే విధంగా జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్ ప్రత్యేకంగా అన్ని మండలాలలో పట్టణ కేంద్రంలో పర్యటిస్తూ సమన్వయం చేస్తున్నారు. ముదిరాజులను బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపే విధంగా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు కొలుపుల హరినాద్, మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నరసింహ భువనగిరి పట్టణానికి చెందిన ఇట్టబోయిన గోపాల్ తోపాటు ఇతర ముదిరాజ్ పెద్దలను ఇప్పటికే నియోజకవర్గం అంతా పర్యటించేటట్లు చేశారు. మత్స కార్మిక సంఘాలను కలిసి వరాలు కురిపిస్తున్నారు. గౌడ సామాజిక వర్గంలోని అతికం లక్ష్మీనారాయణ, నల్ల మాస్ రమేష్ గౌడ్ తోపాటు ఆ సామాజిక వర్గం నాయకులకు ఇప్పటికే మాట్లాడి వారిని పురమాయిస్తున్నారు . పద్మశాలి సంఘం యాదవ సంఘాలు ఇదే తరహాలో వారి వారి ఓట్లు రాబట్టడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. భువనగిరి మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోదా శ్రీనివాసు కాంగ్రెస్కు గుడ్ బాయ్ చెప్పి బీఆర్ఎస్ లో చేరడం అందులో భాగమే. ఇదే తరహాలో కాంగ్రెస్ మండలాల వారీగా ఆయా కులాల సంబంధించిన నాయకులను ప్రచారంలోకి దింపారు. పట్టణానికి చెందిన పద్మశాలి యాదవ సంఘానికి చెందిన నాయకులను కాంగ్రెస్ పార్టీ ఆకట్టుకొని చేర్చుకుంది. మరింత మంది కోసం ప్రయత్నాలు చేస్తున్నారు.

చేతులు మారుతున్న నగదు

ఇతర పార్టీల నాయకులు కుల సంఘ నాయకులను వారి అనుచరులను చేర్చుకోవడానికి రాష్ట్రంలోనే భువనగిరి నియోజకవర్గంలో నగదు చేతులు మారుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయా మండలాలు వారిగా కావాల్సిన నగదును గోప్యంగా పెట్టినట్లు సమాచారం. ప్రభుత్వపరంగా రావాల్సిన కుల భవనాలకు డబ్బులు కేటాయిస్తానని హామీలు పెద్ద ఎత్తున ఇస్తున్నారు. ఇరు పార్టీల మధ్య బీసీల పట్ల ఆసక్తి వ్యక్తిగతంగా నగదులు తీసుకుంటారో లేక వారి కులాల వారిగా అభివృద్ధికి శ్రీకారం చుడతారు చూడాలి.



గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ -రామన్నపేట

జిల్లాలో గౌడ సోదరులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారంజిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ను మర్యాదపూర్వకంగా సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్ గౌడ్ గౌడ సోదరులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండింగ్ లేకుండా చూడాలని, ఈత, తాటి వనాల పెంపకానికి ప్రతి మండలంలో భూమిని కేటాయించాలని, ప్రభుత్వ భూముల్లో చెరువు కట్టలపై నాటిన ఈత, తాటి వణాల సంరక్షణకు ప్రత్యేక దృష్టి పెట్టాలనికోరారు.ఎ. అనంతరం జిల్లాలోని ఆత్మకూర్ మండలం రాఘవపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు అరాఘటి మచ్చగిరి ప్రమాదవశాత్తు తాటి చెట్టు నుండి జారీ కింద పడి గాయాలై భువనగిరి ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మచ్చగిరి ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సుధగాని శంకరయ్య గౌడ్, ర్యాగటి స్వామి గౌడ్, తోర్పునూరి శ్రీనివాస్ గౌడ్, శ్రీశైలం గౌడ్, ఆనంద్ గౌడ్, సుధగాని కృష్ణ మూర్తి గౌడ్, ఎరుకల చక్రపాణి గౌడ్, పల్సం నరేందర్ గౌడ్, తోర్పునూరి ఉదయ్ కిరణ్ గౌడ్, యామగాని నర్సింహా గౌడ్, శ్రావణ్ కుమార్ గౌడ్, సుధగాని నర్సింహా గౌడ్, వీరమల్ల రమేష్ గౌడ్, సతీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తిరునగరి శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణానికి చెందిన తిరునగరి శ్రీనివాస్ హైదరాబాదులో జరిగిన ఉస్మానియా యూనివర్సిటీ 83వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ డిగ్రీని అందుకున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఛాన్సలర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళసై సౌందరరాజన్ సమక్షంలో, స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన భారత ప్రభుత్వ పద్మశ్రీ అవార్డు గ్రహీత, అమెరికాలోని ప్రతిష్టాత్మకమైన అడోబ్ సీఈఓ శాంతను నారాయణ్, ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స లర్ ప్రొఫెసర్ డి. రవీందర్ చేతుల మీదుగా శ్రీనివాస్ డాక్టరేట్ డిగ్రీని అందుకున్నారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత, మహాకవి, పద్మభూషణ్ డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహిత్యం పై 'సినారె కవిత్వంలో ప్రయోగాలు- ప్రతీకలు' అన్న అంశంపై సమగ్ర అధ్యయనంతో కూడిన పరిశోధనను ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ నుండి సీనియర్ ప్రొఫెసర్ ఎస్. ఆర్ వెంకటేశం పర్యవేక్షణలో పూర్తిచేసి సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించినందుకు ఈ డాక్టరేట్ లభించింది.

డాక్టరేట్ అందుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు ముత్యాలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న నల్లబోలు ముత్యాలుకి , 83 వ ఉస్మానియా యూనివర్సిటీ శాతనాకొత్సవం ఆడోబ్ సీఈఓ శాంతన్ నారాయణ్ ,వాయిస్ ఛాన్సెలర్ ప్రో.రవీందర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నరు. పొలిటికల్ సైన్స్ వీభాగంలో "పొలిటికల్ సోషలిజషన్ అఫ్ ట్రైబల్స్ ఏ స్టడీ అఫ్ నల్గొండ జిల్లా తెలంగాణ "అనే అంశంలో పరిశోధన గ్రంధాన్ని ప్రొపేసరు, జాడి.ముసలయ్య పర్యవేక్షణ లో అందజేశారు. ముత్యాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరు లో పొలిటికల్ సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వరిస్తున్నారు. ఈ సందర్బంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. లక్ష్మణ్ నాయక్ ,వాయిస్ ప్రిన్సిపాల్ సిహేచ్. సత్యనారాయణ ఇతర అధ్యాపకులు భోధనేతర సిబ్బంది, విద్యార్థులు అభినందనలు తేలియజెశారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నవతెలంగాణ-వలిగొండ

మండల కేంద్రంలో చెందిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామపంచాయతీ మొదటి వార్డు మెంబర్ ఎక్కడ దేవి ప్రమీల ఆమె కుమారుడు గుట్ట మాజీ ధర్మకర్త ఎక్కడ దేవి శ్రీనివాస్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్ తో కలిసి వందమంది కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంకలకుష్టయ్య నాయకులు శ్రీనివాస్ గడిసే రవి ,సతీష్ పాల్గొన్నారు .

రాజపేట : మండల కేంద్రానికి చెందిన నమిలే కేదారి నరసమ్మ గౌడ్, వైఎస్ఆర్సిపి మండలాధ్యక్షుడు రాంగల శీను, సింగల్ విండో మాజీ డైరెక్టర్ సుదర్శన్(టిఆర్ఎస్)%ఎతీం% నాయకులు సుమారుగా 100 మంది ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో చేరినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శి మసిరెడ్డి సురేందర్ రెడ్డి, మంచాల వీరేశం,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, నవీన్ కుమార్ ,మేడిశెట్టి సురేందర్ అంబా బాయ్ తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ బైక్ ర్యాలీ...

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం నుండి మునుగోడు బీఎస్పీ అభ్యర్థి ఆందోజు శంకరాచారి గురువారం200 బైక్లతో ర్యాలీ నిర్వహించారు.అంతకుముందు బైక్ ర్యాలీని బీఎస్పీ సీనియర్ నాయకులు మస్కు నరసింహ జండా ఊపి ప్రారంభించారు.బీఎస్పి మునుగోడు అభ్యర్థిగా ఆందోజు శంకరాచారికి రెండోసారి టిక్కెట్ కేటాయించడంతో తొలిసారిగా నియోజకవర్గానికి చౌటుప్పల్ నుండి నారాయణపురం మునుగోడు మీదుగా చండూరు వరకు బైక్ ర్యాలీ కొనసాగింది. మునుగోడు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి 4,146 ఓట్లు తెచ్చుకున్నారు.ఈ సార్వత్రిక ఎన్నికల్లో బహుజన వాదమే ఎజెండగా ప్రజల్లోకి వెళ్తామని ఆందోజు శంకరాచారి తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ బీఎస్పీ మండల అధ్యక్షులు తగరం సుభాష్ చంద్రబోస్,మునుగోడు నియోజకవర్గ నాయకులు మస్కు నరసింహ,పల్లె లింగస్వామి పాల్గొన్నారు.

రమ్య రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని తల్లిదండ్రులు సత్యాగ్రహ దీక్ష

నవతెలంగాణ -కోదాడరూరల్

రమ్య రెడ్డి మృతికి కారణమైన కార్పొరేట్ వైద్యశాలపై ఇంతవరకు చర్య తీసుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన మృతురాలు రమ్య రెడ్డి ప్రథమ వర్ధంతి కావడంతో తల్లిదండ్రులు సత్యనారాయణరెడ్డి హైమావతి లు గురువారం మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామంలో సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామస్తులు సత్యాగ్రహ దీక్షకు సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ కార్పొరేట్ ఆసుపత్రుల నిర్లక్ష్యం కారణంగా మంచి భవిష్యత్తు ఉన్న సాఫ్ట్ వేర్ ఉద్యోగిని బలి తీసుకోవడం చాలా బాధాకరమని అన్నారు. అప్పటినుండి ఇప్పటివరకు గ్రామ ప్రజలు రమ్య రెడ్డి తండ్రి సత్యనారాయణ రెడ్డి తెలంగాణ ప్రభుత్వ అధికారులను మంత్రులను ఎన్నో దపాలుగా కలిశాడు. తన బిడ్డకు జరిగిన అన్యాయాన్ని వివరించేందుకు పలు సందర్భాలలో ప్రభుత్వ పెద్దలను కలిసినప్పటికీ కార్పొరేట్ ఆసుపత్రులకు వంత పలుకుతూన్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్లాంటి పేద ప్రజల జీవితాలతో చలగాటమాడుతున్నటువంటి కార్పొరేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ గ్రామంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టినట్లు తెలిపారు . నిన్నగాక మొన్న టిఆర్ఎస్ ఎంపీపై కత్తి దాడి జరిగిన క్షణాల్లోనే ముఖ్యమంత్రి మంత్రులు అప్రమత్తమై టిఆర్ఎస్ నాయకులు వ్యవహరించిన తీరు మాలాంటి పేదలకు జరుగుతున్న అన్యాయంపై స్పందించని ప్రభుత్వం ఇకనైనా ప్రభుత్వం మేలుకొని రమ్యరెడ్డికి న్యాయం చేయాలని పలు రాజకీయ పార్టీ ల నాయకులు ప్రజా సంఘ నాయకులు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, ఎంపీటీసీ సుమన్ రెడ్డి, సింగారం సర్పంచ్ శిరీష కొండారెడ్డి ,గ్రామానికి చెందిన నాయకులు, తదితరులు పాల్గొన్నారు .

అంతర్గత సమస్యలతో బీజేపీ అతలాకుతలం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో అంతర్గత సమస్యలతో బీజేపీ పార్టీ అతలాకుతలమవుతుంది . కార్యకర్తల మనోవేదన పంచుకునే పరిస్థితి,ఆ పార్టీ నాయకులకు కరువైందని కార్యకర్తలు మానోవేదన చెందుతున్నారు. బహిరంగంగానే నాయకుల పై అసమ్మతిని వెలగకుతున్నారు. భారతీయ జనతా పార్టీ ఎండమావుల వెంట పరుగులు తీస్తోందని, బీజేపీలో నాయకత్వ సమస్య ఉందని, క్రమశిక్షణ, అంకితభావం, సిద్ధాంతం పై నిబద్ధతగ, పనిచేసిన వారికి గుర్తింపు కరువైంది అంటున్నారు. పార్టీ కోసం పని చేస్తూన్న నిజమైన కార్యకర్తలకు సమాధానం చెప్పాలని నిలదీస్తున్నారు. ఆత్మపరిశీలన, ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతున్నారు. ఒంటెద్దు పోకడలని నిలదీస్తే, గల్లాలు గల్లాలు పట్టుకొని బజారులో కోట్టుకున్న పరిస్థితులు బిజెపిలో ఉన్నాయి.

ఇప్పుడు పార్టీలో నాయకత్వ బాధ్యతలు మోస్తున్న వారికంటే ,ముందు నాయకత్వ బాధ్యతలలో ఉన్న నేతలు నాడు ఇదేవిధంగా సిద్ధాంతాలను పక్కన పెట్టి ఇతర పార్టీల నుండి వలసలను ప్రోత్సహించాలని అనుకుంటే, వీరి పరిస్థితి ఎలా ఏవిధంగా ఉండేదో, ఎక్కడ ఉండేవారో నిలదీస్తున్నారు. కార్యకర్తలు నాయకులు అవ్వొద్దా? కార్యకర్తలు కార్యకర్తలు గానే మిగిలిపోవాల? మీరు మాత్రమే నాయకులుగా ఉండాలా? మీటింగులు, ధర్నాలు, రాస్తారోకోలకు జన సమీకరణ చేసే పనిముట్లు గానే మిగిలిపోవాలని బగ్గుమంటున్నారు. పార్టీ పుట్టినప్పటినుండి జండా మోస్తూ ప్రతి ఎలక్షన్లలో పార్టీ జెండాను నిలబెడుతూ తక్కువ ఓట్లు వచ్చిన, అసలు ఓట్లు రాకపోయినా, పార్టీ ఉనికిని ప్రదర్శించడం కోసం పోటీ చేసి చేసి ఎన్నో ఏళ్ళ నుండి పార్టీని నమ్ముకుని పార్టీకోసం పనిచేస్తున్న కార్యకర్తల పరిస్థితిని ఒకసారి ఆలోచించవలసిందిగా కోరుతున్నారు. చాలా కాలంగా పార్టీ జండా మోస్తూ, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, అధిష్టానం అదుపాజ్ఞలకు బద్ధులై, పదవీ వ్యామోహం దరిచేరనీయక, పార్టీ కొరకు జీవితకాల త్యాగాలు చేస్తూ, తమ రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్న కార్యకర్తల నైతికత విలువలు లెవని పలువురు వాపోయారు. అధికార పగ్గాలు పార్టీ చేతిలో ఉన్నంతకాలం కాడిమోసే కార్యకర్తలలోని అసంతృప్తి అణచిపెట్టబడినా, పార్టీ అధికారం కోల్పోయిన మరునాడు, ఎంత క్రమశిక్షణ కలిగిన పార్టీ అయినా కోలుకోలేని స్థాయిలో నష్టపోవటం అనివార్యమాని కుండ బద్దలు కొడుతున్నారు. అధ్యక్షున్ని మార్చేసి పార్టీ ఎదుగుదలను నిలిపేశారు. అయారాం గయారాం లను ప్రోత్సహిస్తూ కార్యకర్తల మానసిక స్థయిర్యాన్ని, ధైర్యాన్ని దెబ్బతీస్తున్నారని చర్చించుకుంటున్నారు. కార్యకర్తలు కార్యకర్తలుగానే మిగిలిపోతునరని, ఎన్నో ఏళ్ళ నుండి పార్టీని, సిద్ధాంతాన్ని నమ్మికొని పనిచేస్తున్న నిజమైన కార్యకర్తలను గుర్తించాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.